



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం 18, జూలై, 2025







## మహిళల ఆర్థిక సాధికారతే

# ప్రభుత్వ లక్ష్యం...

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల
మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ దృఢ సంకల్పం
- కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- పాలేరు నియోజకవర్గంలోని 4585 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 62 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులు
- పాలేరు నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పాల్గొన్న మంత్రి పొంగులేటి

**ఖమ్మం బ్యూరో/కూసుమంచి, సూర్య మేజర్ న్యూస్ :** మహిళల ఆర్థిక సాధికారతే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, ఏ దిశగా దృఢ సంకల్పం తో ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు, గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఆవరణలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి పాలేరు నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు.


వివరాలు 2 లో..


## ఇల్లందులో అట్టహాసంగా

# ఇందిరా మహిళాశక్తి సంబరాలు

- ప్రభుత్వ పాలనలో మహిళలకు గౌరవం.. పేదప్రజలకు భరోసా
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఇందిరా మహిళాశక్తి తెలంగాణ మహిళల ఆత్మవిశ్వాసానికి నిదర్శనం
  మంత్రి ధనసరి అనసూయ
- రూ.28.75 కోట్ల వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ చేసిన మంత్రులు

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఇందిరా మహిళాశక్తి సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్రరెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళశిశు వయోవృద్ధుల సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. తొలుతగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకఅతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.




## భద్రాద్రి జిల్లాకు నేషనల్

# జియోస్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు

ఐఐటీ బాంబేలో అవార్డు అందుకున్న కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగానికి ప్రతినిధిగా, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారంఐఐటి బాంబేలో నిర్వహించిన 'ఓపెన్ సోర్స్ జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం(జిఐఎస్) డే'లో 'నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు', ఓపెన్ సోర్స్ జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం(జిఐఎస్) కోహార్ట్ అవార్డు' లను అందుకున్నారు.ఈ అవార్డులను ఐఎస్ఆర్ఓ మాజీ చైర్మన్ ఏ.ఎస్. కిరణ్ కుమార్ ప్రదానం చేశారు.


2లో





ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 37వ డివిజన్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

## నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను

# సకాలంలో పూర్తి చేయాలి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల
మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు



**ఖమ్మం, సూర్య బ్యూరో జూలై- 17 :** నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు గురువారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 37వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ నిధులు రూ. 175 లక్షలతో రైల్వే స్టేషన్ దగ్గర్లో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలం లో పూర్తి చేయాలని తెలిపారు.


3లో

# మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం...








మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంతో తల్లికి కొడుకుకి ఉన్న అవినాభావ సంబంధం నాకు ఉందన్నారు. మీ దీవెనలతో 18 నెలల క్రితం ఇక్కడి నుంచి కనివివి ఎరుగని మెజారిటీ తో నన్ను గెలిపించారన్నారు. రావణాసుర పరిపాలన వద్దు అని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కి అధికారం కట్టబెట్టారన్నారు. పేదోడికి భరోసా ఇవ్వడంలో ఆనాటి ప్రభుత్వం విఫలమైందని, కానీ పేదవాడి పక్షపాతిగా ఈ 18 నెలల నుంచి ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అన్నారు. పేదవాడి పక్షపాతిగా ఎలా నడుచుకుంటున్నమో చెప్పడానికే రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఆనాటి ప్రభుత్వం బెల్ట్ షాపులు పెట్టి ప్రోత్సహిస్తే, మీరు ఎంచుకున్న ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులను ఇచ్చిందని మంత్రి అన్నారు. రెండు రోజుల క్రితమే రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తుంగతుర్తిలో ప్రారంభించుకున్నామన్నారు. 5 లక్షల 65 వేల కొత్త రేషన్ కార్డులను ఈ ప్రభుత్వం ఇస్తుందని, 16 లక్షల మంది పేర్లు రేషన్ కార్డుల్లో చేర్పులు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆనాటి ప్రభుత్వం పదేళ్ళలో 90 వేల ఇండ్లు మంజూరు చేసి, 60 వేల ఇండ్లు మాత్రమే పూర్తి చేసిందని, మిగతా 30 వేలు మొండి గోడలతో అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. అంటే సగటున గడిచిన పదేళ్లలో ఆనాటి ప్రభుత్వం హయంలో ఏడాదికి కేవలం 6 వేల ఇళ్లు మాత్రమే పేదలకు ఇచ్చారన్నారు. ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వంలో మొదటి విడతలోనే ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా రాబోవు మూడు విడతల్లోనూ అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, ఎవరూ కూడా ఇల్లు రాలేదని ఆభద్రతకు లోను కావొద్దన్నారు. పాలేరు నా ఇల్లు ప్రతీ ఒకరికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని మంత్రి అన్నారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా పేదవాడు ఐతే చాలు ఇందిరమ్మ ఇళ్లు, సంక్షేమ పథకాలను అందించే బాధ్యత తనదని తెలిపారు. గత ప్రభుత్వం రైతుని రాజు చేస్తామని చెప్పి పదేళ్లలో కేవలం రూ.17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 10 నెలల్లోనే 20 వేల కోట్లకు పైగా రైతు రుణమాఫీ చేసి చూపిందన్నారు. రైతు భరోసా ను ఎకరాకు 10 వేల నుండి 12 వేలకు పెంచి, 9 రోజుల్లోనే 9 వేల కోట్లను రైతు ఖాతాల్లో జమ చేసిందన్నారు. సన్నాలకు మద్దతు ధర తోపాటు, 500 రూపాయల బోనస్ ఇచ్చి రైతును రాజు చేసింది. నిరుద్యోగ యువతకు అన్న మాట ప్రకారం 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. రాబోయే కొద్ది కాలంలోనే మరిన్ని ఉద్యోగాలు ఇస్తామని, కేవలం రెండేళ్ల లోనే లక్ష ఉద్యోగాలు ఇస్తామని, ఇలా దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం, చివరికి కేంద్ర ప్రభుత్వం కూడా ఇవ్వలేదని మంత్రి తెలిపారు. హాస్టల్ లలో మెస్ ఛార్జీలు 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచి, పిల్లలకు మంచి ఆహారం అందిస్తున్నామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే వంట గ్యాస్ సిలండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు మన ప్రభుత్వం పెంచిందన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మన ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ధాన్యం కొనుగోలు, ఆర్టీసీ అద్దె బస్సుల బాధ్యత నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇవ్వాలన్నదే మన ప్రభుత్వం ధ్యేయమని తెలిపారు. మహిళా సంఘాల నుంచే ఆడబిడ్డలు ఇందిరమ్మ ఇళ్లు కట్టు కోవడానికి రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, పాలేరు నియోజకవర్గంలోని 4585 మహిళా సంఘాలకు 5 కోట్ల 62 లక్షల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. గత సంవత్సరం మొదలైన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అంచెలంచెలుగా ఎదిగి, ఎన్నో విజయాలు సాధించిందన్నారు. అద్దె ఆర్టీసీ బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, స్త్రీ టీ, షీ రాక్స్ కేంద్రాలు ఎన్నో ఏర్పాటయి, మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి, ఆర్థిక సాధికారత దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. రుణాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ 14 జూలై న సీఎం తుంగతుర్తి లో ప్రారంభించారన్నారు. జిల్లాలో 19 వేల 400 పై చిలుకు కొత్త కార్డులు ఇస్తున్నామన్నారు. కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ప్రతి నెల అందిస్తున్నామన్నారు. అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, సంక్షేమ గురుకులాల్లోనూ పిల్లలకు సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గంలోని 4585 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 62 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను, లోన్ భీమా క్రింద 56 మంది సభ్యులకు గాను రూ. 44.90 లక్షల చెక్కును సభ్యుల సంఘాలకు, ప్రమాద భీమా క్రింద 5 గురు సభ్యుల నామినీ ఖాతాల్లో 10 లక్షల చొప్పున 50 లక్షలు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, డిఎం సివిల్ సప్లయిస్ శ్రీలత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపిడివో లు, , మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో అట్టహాసంగా ఇందిరా మహిళాశక్తి సంబరాలు




మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం రేవంత్ సర్కారు పనిచేస్తోందని, గత ప్రభుత్వంలాగా కాకుండా ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు.

### కోటిమందిని కోటీశ్వరులు చేయడమే రేవంత్ సర్కారు లక్ష్యం- మంత్రి పొంగులేటి

ఇచ్చిన హామీల్లో దాదాపు అన్ని హామీలను అమలుచేసి తమది మాటల ప్రభుత్వం కాదనీ, చేతల్లో చూపే ప్రభుత్వమని పేదలకు అండగా నిలబడే ఇందిరమ్మ పాలనతో ప్రజల గుండెల్లో తమ ప్రభుత్వం చోటు సంపాదించుకుందని తెలిపారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న 'కోటి మందిని కోటీశ్వరులుగా చేయాలి' అనే ఆలోచన కేవలం హామీ కాదనీ అది కార్యరూపం దాలుస్తోందని చెప్పారు. మన ప్రభుత్వంలో తొలి 24 గంటల్లోనే మహిళలకు ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం కల్పించిందనీ నెలకు సగటున ప్రతిమహిళ 2-4వేలరూపాయల ఆదాచేసుకునే స్థితి ఏర్పడిందన్నారు. అలాగే రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు మెరుగైన వైద్యం, రెండొందల యూనిట్ల ఉచిత విద్యుత్, రూ 5లక్షల గృహనిర్మాణ సహాయం వంటి పథకాలు మహిళల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని మంత్రి వివరించారు. అలాగే రైతుల పట్ల ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోందని, రైతుబంధు, పంట పెట్టుబడి సాయం, రూ 21 వేలకోట్ల రుణమాఫీ, 9 రోజుల్లో రూ 9వేల కోట్ల నిధులజమ వంటి చర్యల ద్వారా రైతుల ఆత్మవిశ్వాసం పెరిగిందని తెలిపారు. నూతనంగా 60వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు త్వరలోనే మరో 40వేల నియామకాలు చేపట్టనున్నట్టు పొంగులేటి తెలిపారు. మహిళలకు గౌరవం, రైతుకు మద్దతు, యువతకు అవకాశాలు ఇవే మనపాలనకు గుర్తింపు అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

### మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే ఇందిరా మహిళాశక్తి ధ్యేయం-మంత్రి సీతక్క

మహిళల ఆర్థిక అభివృద్దే సమాజ అభివృద్ధికి నిజమైన బలమని ఈసృష్టికి మూలం అమ్మ అని మహిళ లేకుండా ఒక్కఇల్లు సుఖంగా ఉండదనీ అందుకే మహిళను గౌరవించాలి, మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాలని సీతక్క అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన 'ఇందిర మహిళశక్తి' పథకం తెలంగాణ మహిళలకు ఆర్థికంగా స్వావలంబనను అందించడానికి ఒక మార్గదర్శకంగా నిలుస్తోందని ఆమె తెలిపారు. గతంలో సభ్యత్వ పరిమితి 18-60 వయస్సుతో ఉండేదని, కానీ ఇప్పుడైతే 60 ఏళ్లు దాటిన వారినీ మహిళాసంఘాల్లో చేర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సిరిసిల్ల చేనేత చీరలు దుబాయ్ నుంచి కాదు, బొంబాయ్ నుంచి కాదు మనసొంత మహిళలు చేతి కార్మికతతో నేసినవి వాటి పంపిణీ కార్యక్రమాలు త్వరలోనే చేపడతామన్నారు. మహిళా సాధికారతకు ఇందిరమ్మ ప్రభుత్వం కట్టుబడి కృతనిశ్చయంతో పనిచేస్తోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. అనంతరం ఇల్లందు నియోజకవర్గ పరిధిలో బ్యాంకు లింకేజి 346 స్వయం సహాయక సంఘాలకు రూ.28.75 కోట్లు, వడ్డీలేని రుణాలు 5995 స్వయం సహాయక సంఘాలకు రూ.4.85 కోట్లు, లోన్ భీమా, ప్రమాద భీమా 21 మంది సభ్యులకు రూ.19,84,317 మంత్రులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మహబూబాబాద్ డిఆర్డిఓ మధుసూదన్ రాజు, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఇల్లందు తాసిల్దార్ రవికుమార్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఇల్లందు ఎంపీడీవో ధన్సింగ్ డిఎస్ఓ రుక్మిణి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ స్వర్ణలత, కాంగ్రెస్ నేతలు మడుగు సాంబమూర్తి, దొడ్డ డానియల్, సైదులు, చిల్ల శ్రీనివాసరావు, గందే సదానందం, మార్కెట్ ఛైర్మెన్ రాంబాబు, మంగీలాల్, మహిళా నాయకులు స్వరూప, విజయ, నిర్మల, కార్యకర్తలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాకు నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు

మొదటి పేజీ తరువాయి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రామీణ సమస్యల పరిష్కారం కోసం చొరవ తీసుకుని, జియోస్పేషియల్ టెక్నాలజీ నిపుణులతో కలిసి భారతదేశంలో నిర్వహించిన మొట్టమొదటి 'ఓపెన్ సోర్స్ జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం(జిఐఎస్) సదస్సు' నిర్వహణకు గాను, అలాగే జిల్లాలోని వివిధ సమస్యలకు సంబంధించి ఓపెన్ సోర్స్ జియోస్పేషియల్ టెక్నాలజీ ద్వారా జిల్లా విద్యార్థులు, అధికారులు భాగస్వాములుగా పాల్గొని, మన జిల్లా సమస్యలను లోకల్ స్థాయిలో పరిష్కరించే విధంగా కృషి చేసినందుకు ఈ రెండు అవార్డులు లభించాయి. జిల్లా స్థాయిలో జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం(జిఐఎస్) ఆధారిత వ్యవస్థలను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి, గ్రామీణ సమస్యల పరిష్కారంలో జియోస్పేషియల్ టెక్నాలజీ వినియోగంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పినందుకు ఈ గుర్తింపు లభించింది. గోదావరి వరదల సమయంలో ఫ్లడ్ ప్రిడిక్షన్, గ్రామీణ స్థాయిలో జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం(జిఐఎస్) స్కిల్లింగ్, విభిన్న శాఖల డేటాను భౌగోళిక సమాచారంతో అనుసంధానం చేసి నిర్ణయాలు తీసుకునే విధానాలను జిల్లా యంత్రాంగం ముందుండి అమలు చేసింది.భారతదేశంలో మొట్టమొదటి "ఓపెన్ సోర్స్ జిఐఎస్ కోహార్ట్" ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసి, ఐఐటి బొంబాయి ఫ్రీ ఓపెన్ సోర్స్ సాఫ్ట్వేర్ ఫర్ ఎడ్యుకేషన్ జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం సహకారంతో క్వాంటమ్ జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం వినియోగాన్ని గ్రామీణ సమస్యల పరిష్కారానికి ప్రాక్టికల్గా నేర్పడంలో జిల్లా నేతృత్వం వహించింది. గోదావరి వరదల ముందు ముంపు గ్రామాల గుర్తింపు, పిహెచ్సి పరిధిలో విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణ, పత్తి రైతులను మునగ సాగు వైపు మారుస్తూ రైతులను స్వయం సమృద్ధి వైపు నడిపించే ప్రయత్నాలు జిల్లాలో కొనసాగుతున్నాయి. అవార్డు అందుకున్న సందర్భంలో కలెక్టర్ మాట్లాడుతూ "భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భౌగోళికంగా తెలంగాణలో అతిపెద్ద జిల్లా, 37% గిరిజన జనాభాతో విస్తరించిన జిల్లా. గిరిజనుల విలువైన సంస్కృతి కలిసికట్టుగా అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లే మార్గాన్ని చూపిస్తోంది. జిఐఎస్ సాయంతో పత్తి, మొక్కజొన్న పొలాలను మ్యాప్ చేసి, రైతులను మునగ సాగు వైపు మళ్లించే ప్రయత్నం మొదలుపెట్టాము. ఇది రైతులను ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మార్చడానికి దోహదపడుతోంది. అలాగే, మేకల పెంపకం, మేకపాల ఉత్పత్తి పెంపుదలపై జిఐఎస్ ఆధారంగా పరిశీలనలు జరుగుతున్నాయి.ఈ వేదిక ద్వారా ఐఐటి బొంబాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని జిల్లాకు తీసుకువచ్చి, రైతులు, విద్యార్థులు, అధికారులు అందరికీ ఉపయోగపడేలా చేస్తున్నాము.విద్యార్థులు ఐఐటి బొంబాయి సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం, పట్టణాభివృద్ధి, కమ్యూనికేషన్ విస్తరణలో దృష్టి పెట్టి ఉత్పాదకతను పెంచి జిల్లాకు ఆర్థిక వృద్ధిని తీసుకురాగలరని నమ్మకం ఉంది. ఈ సందర్భంలో ఐఐటి బొంబాయి నిపుణులు, శాస్త్రవేత్తలు, వివిధ సంస్థలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఆహ్వానిస్తున్నాను. అన్ని విభాగాలను అనుసంధానించి అభివృద్ధి దిశగా కలిసి పనిచేయాలని కోరుకుంటున్నాను."

### జిల్లాకు గర్వకారణం:

ఈ రెండు అవార్డులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులందరికీ గర్వకారణమని, జిఐఎస్ ఆధారిత కార్యక్రమంలో కృషి చేసిన హెచ్ పి హెచ్ ఎఫ్ బృందానికి, ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలో నవనీత్ కు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అభినందనలు తెలిపారు.జిల్లా అభివృద్ధి దిశగా జిఐఎస్ ఆధారిత వ్యవస్థలను మరింత సమర్థవంతంగా విస్తరించేందుకు, ప్రజల అవసరాలకు అనుగుణంగా వాటిని అందుబాటులోకి తీసుకురావడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉంటుంది" అని పేర్కొన్నారు.ఫ్రీ ఓపెన్ సోర్స్ సాఫ్ట్వేర్ ఫర్ ఎడ్యుకేషన్ (ఎఫ్ ఓఎస్ఎస్ ఈఈ) (జిఐఎస్ ), ఐఐటి బొంబాయి , విద్యాశాఖ, భారత ప్రభుత్వం (ఎన్ఎం ఈఐసిటి) ఆధ్వర్యంలో నిర్వహించిన 'నేషనల్ జియోస్పేషియల్ అవార్డ్స్ 2025 (ఎడిషన్ 02)' లో ఈ రెండు అవార్డులు లభించాయి. ఇవి 'నేషనల్ జియోస్పేషియల్ పాలసీ 2022' మరియు 'ఇండియన్ స్పేస్ పాలసీ 2023' కు అనుగుణంగా జియోస్పేషియల్ వినియోగాన్ని ప్రోత్సహించడానికి గుర్తింపుగా నిలుస్తాయి.

# రామయ్య సేవలో శ్రీ శ్రీ శ్రీనివాస నంద సరస్వతి స్వామి...





**భద్రాచలం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని శ్రీనివాసానంద సరస్వతి స్వామీజీ గురువారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాసా ఆనంద సరస్వతి స్వామి వారికి ఆలయ మర్యాదలతో వరి వట్టం కట్టి స్వాగతించారు. గర్భగుడిలో ప్రత్యేక పూజలు, అనంతరం లక్ష్మీ తాయారు అమ్మ వారి గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం బిజెపి శ్రేణులతో. సాధు సంక్షేమ పరిషత్ గౌరవాధ్యక్షుడు నారాయణరావు, సాధువులతో పురుషోత్త పట్టణం చేరుకున్నారు. అక్కడ రామాలయంలో పురుషోత్తపట్నం ప్రజలు వీరిని సాధారంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. రామయ్య భూములు సమస్యలు ఎండోమెంట్ ఉన్నత అధికారులు, గ్రామ పెద్దలు సమన్వయంతో సమస్య పరిష్కరించుకోవాలన్నారు. ఎండోమెంట్ అధికారులు హడావుడిగా రైతులపై పడటం చాలా అన్యాయమని, రైతులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదన్నారు. తరతరాలుగా నివాసముంటున్న గ్రామస్తులకు కాకుండా.... ఎవరికి పడితే వారికి ఇష్టానుసారంగా దేవుడు భూములను ఎండోమెంట్ అధికారులు అమ్మాలనుకుంటే సాధు పరిషత్ ఊరుకునే ప్రశక్తి లేదన్నారు. ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకోవడం సరైనది కాదని, త్వరలోనే సమస్యను ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు తెలియజేస్తామన్నారు.

# గ్రంథాలయ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వీరబాబు





**కొత్తగూడెం ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)–** జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా పసుపులేటి వీరబాబు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా, పలు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ కార్యకలాపాల ఇన్చార్జిగా, కొత్తగూడెం ములుగు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ బాధ్యునిగా, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పలు హోదాల్లో పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ విధేయుడినిగా పేరున్న ఆయనను గ్రంథాలయ చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కరుణ కుమారి ఆయనకు పుష్పగుచ్చాన్ని అందించి ఘన స్వాగతం పలకడం తో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె వీరబాబుకు జిల్లా గ్రంథాలయ ఉద్యోగులను పరిచయం చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంథాలయాలను త్వరలో పరిశీలిస్తానని, ఆయా గ్రంథాలయాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వానికి విన్నవించి పరిష్కరించే దిశగా కృషి చేయనున్నట్లు తెలిపారు. గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలతో సమానమని, అలాంటి దేవాలయాలను సంపూర్ణంగా తీర్చిదిద్ది ఉద్యోగులు సిబ్బంది సహాయ సహకారాలతో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతానని తెలిపారు. అంతా కలిసిమెలిసి పని చేద్దామని, పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి పాఠకులకు అనుకూలమైన వాతావరణాన్ని గ్రంథాలయాల్లో మరింతగా ఏర్పాటు చేద్దామని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రంథాలయాల పరిరక్షణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ ఎం నవీన్ కుమార్, గ్రంథ పాలకులు జి. మణి మృదుల, నాగన్న, మధుబాబు అశ్వరావుపేట నియోజకవర్గ బీసీ సంఘం యువజన అధ్యక్షులు పల్లె వరప్రసాద్, లక్ష్మీదేవి పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జల్లారపు ఈశ్వర్, భద్రాద్రి బీసీ సంఘం ఉపాధ్యక్షులు బండి శ్రీకాంత్ గౌడ్, లక్ష్మీదేవి పల్లి మండలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లావుడియా నరేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేడే కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

## స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘు రామ రెడ్డి అధ్యక్షతన త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలను ప్రజల్లోకి ఏ విధంగా తీసుకుని వెళ్లేందుకు త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించేందుకు కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన విస్తృత స్థాయి సమావేశానికి లక్ష్మీదేవి పల్లి మండలంలోని, 31 గ్రామ పంచాయతీలోని నాయకులు, కార్యకర్తలు శుక్రవారం 3 గంటల లోపు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయానికి రావలసిందిగా తూము చౌదరి కోరారు.

# ఎంబీబీఎస్ ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ఎంబీబీఎస్ విద్యార్హత కొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సింగరేణి ఇల్లందు ఏరియా జియం వీసం కృష్ణయ్య తెలిపారు. బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలో జరిగిన సమవేశంలో జియం కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం విడుదల చేసిన సర్క్యులర్‌లో ఎంబీబీఎస్ విద్యార్హత కోర్సుకు సింగరేణి ఉద్యోగస్తుల కోటాలో సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఎంబీబీఎస్ రామగుండం కాలేజీలో 7సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఈ కాలేజీ కాళోజి నారాయణరావు యూనివర్సిటీ అఫ్ హెల్త్ సైన్స్, వరంగల్ తెలంగాణ స్టేట్ కిందకు వస్తుందని సింగరేణి అధికారులు, ఉద్యోగుల పిల్లలు ఎంబీబీఎస్ (మెడికల్) విద్యార్హత కోర్సులో చేరుటకు దరఖాస్తులు కోరడమైనదని ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు. ధరఖాస్తు చేసుకునే యువతీ యువకులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీచే నిర్వహించిన నీట్ లో ఉత్తీర్ణులై ఉండాలనీ, నీట్ పరీక్షలో సాధించిన ర్యాంక్ ఆధారంగా వారికి స్పాన్సర్షిప్ కల్పించడం జరుగుతుందనీ, స్పాన్సర్షిప్ కేవలం సింగరేణి అధికారుల, ఉద్యోగుల పిల్లలకు మాత్రమేనని, ఉద్యోగస్థుల సౌకర్యార్థం ఈమెడికల్ సీట్ కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు వారి సంబంధిత మైన్స్, డిపార్ట్మెంటులలో ఈనెల 23 తేదీలోపు సంప్రదించి జియం కార్యాలయంలో గల పర్సనల్ డిపాట్మెంటుకు పంపించాలని తెలియజేశారు.

# సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు

## సిపిఐ ఎంఎల్ (మాస్ లైన



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** అమరుల స్మారక స్థూపాల ఆవిష్కరణ సభను విజయవంతం చేసిన ప్రజలకు,విప్లవ శ్రేణులకు, పాత్రికేయ మిత్రులకు, ఆర్థికంగా, హార్దికంగా సహకారాన్ని అందించిన అన్ని వర్గాల ప్రజానీకానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ప్రజాపంథా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు చంద్ర అరుణ,నాయిని రాజు జిల్లా సహాయ కార్యదర్శి అభినందనలను తెలిపారు. గురువారం ఎల్లన్న ట్రస్ట్ భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ నేడు దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు ఎర్రజెండా లేకుండా చేస్తామని కలలుగంటున్న నేపథ్యంలో పీడీత ప్రజల కోసం పనిచేసిన త్యాగమూర్తుల జ్ఞాపక స్మృతి చిహ్నాలను చారిత్రాత్మకంగా నిలిపి భవిష్యత్ తరాలకు సజీవ సాక్షాలుగా నిలిపేందుకు అమరుల స్మారక స్థూపాలు నిలుస్తాయని వారు తెలిపారు. అమరుల స్మారక స్థూపాల ఆవిష్కరణ సభను విజయవంతం చేసిన ఇల్లందు ప్రాంత ప్రజానీకానికి విప్లవ జేజేలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి, ప్రజాపంథా జిల్లా నాయకులు బుర్ర వెంకన్న,ఆర్ బోసు, ఇల్లందు పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న, పిడియస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, ప్రజాపంథా ఇల్లందు పట్టణ నాయకులు వేముల గురునాథం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన బోర్డు పరిశీలికులు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ను గురువారం ఇంటర్మీడియట్ బోర్డు పరిశీలకులు హేమచందర్ ఆకస్మితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కాలేజీలో జరిగిన అడ్మిషన్స్, తరగతి గదులను, సైన్స్ లాబ్స్, ఫిజిక్స్ వాలా తరగతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలేజీలో ఇంకా అడ్మిషన్స్ పెంచాలని కోరారు. మీకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ఇంటర్మీడియట్ బోర్డు నుండి మీకు వెంటనే కల్పిస్తామన్నారు. గత సంవత్సరం 73 ఉన్న అడ్మిషన్స్ ను ఈ సంవత్స100కు పెంచి నందున కళాశాల ప్రిన్సిపాల్ నెల్లూరి శేషు బాబు, కళాశాల అధ్యాపకులను అభినందించారు.

# ఇల్లందులో యూరియా కొరత లేదు

## ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** యూరియా కోరత పై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని రైతులు ఎవరు నమ్మవద్దని ఇల్లందుఎమ్మెల్యే కనకయ్య అన్నారు. రైతులందరికి సరిపడే యురియా అందుబాటులో ఉందనీ, ఇల్లందుకు ఇంకా అదనంగా యురియా పంపించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చోరవ చుపాలనీ ఆదేశించారు. చల్ల సముద్రం,కొమరారం గ్రామాలలో అదనంగా రెండు అమ్మకం కేంద్రాలు ఎర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులకు మార్కెటింగ్ సిబ్బందికి సహకరించాలని ఇల్లందు ఏఎంసి చైర్మెన్ కు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తో పాటు ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, సొసైటి చైర్మెన్ మెట్ల క్రిష్ణ,వ్యవసా శాఖ అధికారులు డిఇఓ బాబు రావు, ఏడిఈ లాల్ చంద్, ఏవో సతీష్, ఏఈఓ లు సందీప్, సుమణ్,యశ్వంత్, ఏటీఎం వంశీ తదితరులు పాల్గోన్నారు.

# నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి



రోడ్ల వెడల్పుతో నగరం సుందరంగాను, ప్రజలకు సౌకర్యవంతంగాను ఉంటుందన్నారు. రోడ్ల వెడల్పు తో ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల సంబరాలు



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాలలో ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. వ్యార్ణ చంద్ర రావు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగ సంబరాలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సదస్సును జయప్రదం చేయండి




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఆగస్టు 1న టేకులపల్లి లోజరిగే భవన నిర్మాణ కార్మికుల సదస్సును జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు టేకులపల్లి ఏరియా కార్యదర్శి డి ప్రసాద్ కోరారు. గురువారం పెట్రాంచలకలో నిర్వహించిన భవన, ఇతర నిర్మాణ కార్మికుల జనరల్ బాడీని సమావేశంలో ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. భవన ఇతర నిర్మాణ కార్మికులు కు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి పటిష్టంగా అమలు చేయాలని వారికి తొమ్మిది వేల పింఛన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన ఇతర నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులు ఇవ్వడంలో లేబర్ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి అర్హత కలిగిన ప్రతి కార్మికులకు లేబర్ కార్డు మంజూరు చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు చట్టబద్ధహక్కులు సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం కార్మికులు ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. కార్మికులు ఐక్యంగా ఉద్యమించినప్పుడే కార్మిక సమస్యలు పరిష్కరించబడతాయని ఆయన అన్నారు. ఆగస్టు 1వ తారీఖున జరిగే భవన, ఇతర నిర్మాణ కార్మిక సదస్సును భవన, ఇతర నిర్మాణ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన, ఇతర నిర్మాణ కార్మికులు ఈసం కార్తీక్, భద్రయ్య, లక్ష్మీనరసు, ముచ్చరాజు, పెనక సత్యనారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం వికాస తరంగిణి ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్య వికాస్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు , మేనేజర్ పాకల వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం దేశ ప్రకృతిక ఆధారం అని శ్రీశ్రీశ్రీ దండి చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో వికాసా తరంగణి ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్య వికాస్ ఆలయంలో ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని, వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గైకాలజిస్టు ఉడతనేని లలిత కుమారి, రూప, వికాసా తరంగణి సభ్యులు మాధవి రవీంద్ర పాల్గొన్నారు. వారిని ఆలయ పాలకవర్గం ఘనంగా సత్కరించి స్వామివారి మెమెంటో అందజేశారు. ఈ వైద్య శిబిరంలో 216 మంది మహిళలను పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు, ఐదు మందికి గర్భకోశ వ్యాధి లక్షణాలు గుర్తించడంతో వారికి నిర్ధారణ పరీక్షలు చేసి చికిత్స చేస్తామని వైద్యులు తెలిపారు. వైద్య శిబిరానికి విచ్చేసిన మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్నపురెడ్డిపల్లి వికాస తరంగణి సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగానికి సభ్యులు, ఆలయ పాలకవర్గ సభ్యులు , ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేట పట్టణాన్ని సుందరీకరిస్తాం..



దొంతికుంట చెరువుకు రింగ్ బండ్ ప్రణాళికలు సిద్ధం చేయండి..

అశ్వరావుపేట మార్నింగ్ వాక్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

**అశ్వారావుపేట రూరల్,సూర్య (మేజర్ న్యూస్) –** అంతర్రాష్ట్ర సరిహద్దులో ఉన్న అశ్వరావుపేట పట్టణాన్ని అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసి, సుందరీకరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం అశ్వరావుపేట రింగ్ రోడ్ నుండి దొంతికుంట చెరువు వరకు మంత్రి పొంగులేటి, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో పాటు భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్‌తో కలసి మార్నింగ్ వాక్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి ప్రజలను పలకరిస్తూ వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవలగా మున్సిపాలిటీగా ఏర్పడిన అశ్వరావుపేట పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంద న్నారు. దొంతికుంట చెరువు పరిసరాలలో ఎనిమిది మీటర్ల వెడల్పుతో రింగ్ బండ్ నిర్మించేం దుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ ప్రాంతాన్ని ప్రజల కోసం విశ్రాంతి కేంద్రంగా అభివృద్ధి చేయాలని, వాకింగ్ ట్రాక్‌లు, పచ్చదనం కలిగిన పార్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పట్టణంలోని రహదారుల వెంట చెత్త వెంటనే తొలగించేలా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచేందుకు మురుగునీరు శుద్ధి చేసే ప్లాంట్ ఏర్పాటు, డ్రైనేజీ లైన్ల నిర్మాణం, విద్యుదీకరణ వంటి పనులు విడతల వారీగా చేపడతామన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో గిరిజన ప్రాంతమైన అశ్వరావుపేట నూతన మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు రహదారుల సుందరీకరణ, సెంట్రల్ లైటింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో మంత్రి వెంట వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ (ప్రాజెక్ట్, ప్లానింగ్)



**ఇల్లందు, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ , ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు గురువారం నాడు ఇల్లందు ఏరియా లోని కోయగూడెం ఓ.సీ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.యం. వి.కృష్ణయ్య ని అడిగి తెలుసుకున్నారు. తరువాత డైరెక్టర్ (పి.పి) కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాకాలంలో ఎదురైయ్యే సమస్యలను గురించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, అలాగే బొగ్గు నాణ్యత సామర్థ్యం పెంచే జి.13 బొగ్గు ఉత్పతి ఐయే లాగా చూడాలని అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు మరియు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి తీయాలన్నారు. అనంతరం జనరల్ మేనేజర్ కార్యాలయములో ఉన్నత అధికారాలతో సమావేశం లో పాల్గొన్నారు. నూతన జే కే కోల్ మైన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన స్థలాలను పరిశీలించి రివ్యూ చేపట్టారు. నూతన ఓ. సి కి సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి బొగ్గు రవాణా జరిగేటట్లు చూడాలని ఏరియా జీఎం కు తెలిపారు. ఈ కార్యక్రమం లో జి.యం ఎస్టేట్ రాధాకృష్ణ, ఎస్ ఓ టు జీఎం రామస్వామి, ఏ.జి.ఎం(ఐ.డి) యం.గిరిధరరావు, కోయగూడెం పి.ఓ గోవింద రావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, డిజియం (సివిల్)రవి కుమార్, డిజియం (ఏరియా వర్క్ షాప్) నాగరాజు నాయక్, ఏరియా సర్వే ఆఫీస్ రాం మూర్తి, ఎస్టేట్ మేనేజర్ శివ వీర కుమార్, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# రైతులందరికీ సకాలంలో యూరియా కొరత లేకుండా అందజేయాలి

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** రైతులందరికీ సకాలంలో యూరియా కొరత లేకుండా అందజేయాలని సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) జిల్లా నాయకులు, గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రాథమిక సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం మండలంలోని రైతులందరికీ సకాలంలో యూరియా అందజేయాలని తహసిల్దార్ రంగు రమేష్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల రూపాయలు పెట్టి పంటలు వేస్తే ఆ పంటలకు మందులు వేయాలంటే యూరియా కొరత తీవ్రంగా ఉందని జిల్లా వ్యవసాయ శాఖఅధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. రోజుల తరబడి ప్రాథమిక సహ కార పరపతి సం ఘం (వి ఎ ని ఎ న్ ) ముందు రైతులు క్యూలో నిలబడాల్సి వస్తుందని అయినా యూరియా దొరకడం లేదని వాపోయారు. ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నప్పటికీ రైతులకు యూరియా అందించటంలో పూర్తిగావిఫలమయ్యారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి యూరియా కొరత తీర్చకుంటే త్వరలో జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు యాసారపు వెంకన్న, పర్శక రవి,ఈసం కృష్ణన్న, మానాల ఉపేందర్, వాగబోయిన సుందర్ రావు, ఈసం మల్లయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత నివారించండి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** రైతులు భూములలో విత్తనాలు వేసి పంట ఎదుగుదల కొరకు, యూరియా కోసం ఎదురుచూస్తున్న, యూరియా కొరతను నివారించాలని ,టేకులపల్లి మండల తాసిల్దార్ లంకపల్లి వీరభద్రంకు ఏఐకేఎంఎస్, న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రం అందజేసినట్లు గురువారం తెలిపారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ,ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి ఎట్టి నరసింహారావులు మాట్లాడారు. రాష్ట్రంలో యూరియా సమస్యను వెంటనేపరిష్కరించాలని, రైతులందరికీ ప్రభుత్వమే యూరియా సరఫరా చేయాలని, లేనియెడల కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు భూక్య హర్ష, నర్సింగ్ ,ధరావత్. వెంకన్న ,మంగీలాలు తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలపై దాడి అమానుషం




-సభ్య సమాజం తలదించుకునేలా ఫారెస్టు అధికారుల దాడులు..
-అటవిక చర్యలపై కమీషన్లు,రాష్ట్ర గవర్నర్‌కు పిర్యాదు చేస్తాం..
-గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ శ్రీరాంనాయక్
-బూతులుతిట్టి జుట్టుపట్టిలాగి కొట్టారు- పోడుభూమి బాధితులు
-పోడుభూమి బాధితులను పరామర్శించిన గిరిజన సంఘం నేతలు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై 17) మండలంలోని మాణిక్యారం,ఎర్రబోడు గ్రామాల దగ్గర ఊటవాగు ప్లాంటేషన్ మహిళ పోడుదారులపై ఫారెస్టు అధికారుల దాడి అమానుషమని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి రమావత్ శ్రీరాంనాయక్ అన్నారు. ఫారెస్టు అధికారుల దాడుల బాధితులను గురువారం గిరిజన సంఘం నాయకులు పరామర్శించారు. పోడు జరిగిన ఘర్షణపై వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫారెస్టు సెక్షన్ అఫీసర్ చక్రవతి తమను బూతులు తిట్టారని, పోడు మీ అయ్య జాగిరా...చెప్పరాని మాటలు అన్నారని, ప్రయివేటు భాగాలపై చేసివేస్తూ నెట్టి, జుట్టు పట్టి కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. పోడులో సగం ప్లాంటేషన్ కు సగం సాగుచేసుకోవచ్చు అనే ఒప్పందంతో తమ సాగు పోడును ప్లాంటేషన్ ఇచ్చామని ప్లాంటేషన్ వేసిన తర్వాత తమను పట్టించుకోలేదన్నారు.తమ భుక్తిని లాక్కొని తమపైనే దాడులకు దిగుతున్నారన్నారు.

**ఎఫ్‌డీవో తో చర్చించిన గిరిజన సంఘం నేతలు**

మహిళ పోడుదారులపై మగ ఫారెస్టు అధికారుల దాడులపై ఫారెస్టు డివిజనల్ అధికారి వెంకట్‌నాయక్‌తో గిరిజన సంఘం నాయకులు మాట్లాడారు. కారేపల్లి ఎఫ్ఆర్వో కార్యాలయంలో రేంజర్ పీ.ఏపా(
పొడిటర్స్‌తో చర్చించారు. ఫారెస్టు దాడులను గిరిజన సంఘం నాయకులు నిరసించారు. సమస్య పరిష్కారం దిశగా కాకుండా కొందరు అధికారులు జఠిలం చేసే విధంగా దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఏ అధికారంతో పోడుదారులపై దాడులు చేస్తారని ప్రశ్నించారు. అనంతరం ఫోనులో ఎఫ్‌డీవో తో గిరిజన సంఘం నేత రమావత్ శ్రీరాంనాయక్ మాట్లాడారు. మహిళలపై దాడి చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చర్చలకు పిలిచి అకారణంగా రెచ్చకొట్టుడు, దాడులకు పాల్పడటంతో ఏమిటని ప్రశ్నించారు. పోడుదారులకు ఒప్పదం ప్రకారం న్యాయం చేయాలన్నారు. దాడులకు పాల్పడిన వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.



**అటవిక చర్యలపై కమీషన్లు, గవర్నర్‌కు పిర్యాదు చేస్తాం**

మహిళలని చూడకుండా ఇష్టం వచ్చినట్లు అటవిక దాడులకు పాల్పడిన ఫారెస్టు అధికారులపై ఎస్టీ కమీషన్, మానవహక్కుల కమీషన్, మహిళ కమీషన్ తోపాటు గవర్నర్‌కు పిర్యాదు చేయనున్నట్లు గిరిజన సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాంనాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం లు అన్నారు. కారేపల్లిలో వారు విలేకరులతో మాట్లాడుతూ పోడుదారులపై ఎలాంటి దాడులు చేయబోమని మంత్రి సీతక్క తెల్పిన అధికారులు అతి ఉత్సహంతో ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ప్లాంటేషన్ ప్రాంతంలో పోడు సాగుస్తున్న వారిపై 2003, 2022 సంవత్సరాలలోనే కేసుసైతం నమోద్కెనాయ న్నారు. ఆ పోడు బాధితులదేనని ఎఫ్ఆర్‌సీ కమిటీ సైతం సర్వే చేసిందన్నారు. మాణిక్యారం ఎర్రబోడు పోడుదారులపై దాడుల విషయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా తీసుకవెళ్లనున్నట్లు తెలిపారు. పోలీసులు కూడా అధికారుల పక్షం వహించవద్దన్నారు. దాడులపై ముందు పిర్యాదు చేసిన బాధితుల పిర్యాదుపై కాకుండా, ఫారెస్టు వారు ఇచ్చిన పిర్యాదుపై కేసులు పెట్టం న్యాయం కాదన్నారు. పక్షపాతం లేకుండా వ్యవహరించాలని కోరారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్‌సింగ్, అదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, గిరిజన సంఘం నాయకులు బాదావత్ శ్రీను, భూక్యా కృష్ణనాయక్, అజ్మీర శోభన్‌నాయక్, లావుడ్యా రవి, గుగులోత్ నాగేశ్వరరావు, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, అన్నారపు కృష్ణ, ముక్కా సీతారాములు, ఐద్వా మండల కార్యదర్శి కే.ఉమావతి తదితరులు పాల్గన్నారు.

## సింగరేణి మండలం లో అడిషనల్ కలెక్టర్, బిడబ్ల్యు అధికారుల అంగన్వాడీ కేంద్రాల తనిఖీలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై 17)మండల కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ మేడం బి డబ్ల్యు గారి ఆదేశంతో ఎంపీపీఎస్ పాఠ శాల పరిధిలో ఉన్న భవిత సెంటర్ ని సందర్శించి పరిశీలించడం జరిగింది. స్కూల్ హెచ్ఎం రమేష్ భవిత సెంటర్ ఐఈఆర్ పి,శైలజతో మాట్లాడటం జరిగింది. ంగా కారేపల్లి 4, 5 అంగన్వాడి సెంటర్స్ ని సందర్శించడం జరిగింది. బాలబాలికలు స్నాక్స్( మురుకులు) తినే విధానాన్ని పరిశీలించడం జరిగిందని సిడిపిఓ తెలిపారు. అదేవిధంగా అంగన్వాడి కార్యకర్తలు వారు చేసిన ప్రీస్కూల్ కార్యక్రమాలు పరిశీలించడం జరిగింది. కేంద్రంలోని బాలబాలికలు అందరూ కూడా చాలా చక్కగా,శుభ్రంగా,శ్రద్ధగా స్నాక్స్ కారపచుట్టలు తిన్నారు. సిడిపిఓ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి. చాలా ఉత్సాహంగా ఈనెల సిలబస్ లో ఉన్న ప్రీస్కూల్ కార్యక్రమాలు పూర్తి చేశారు.

## హెూంగార్డు కుటుంబానికి 38 లక్షల ప్రమాద బీమా సొమ్ము చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించిన ఖమ్మం యూనిట్ కు చెందిన హెూంగార్డు గంటా నరేష్ కుమార్ కుటుంబానికి యాక్సెస్ బ్యాంక్ సాలరీ అకౌంట్‌తో వచ్చే ప్రయోజనాలు మరియు ప్రమాద బీమా సొమ్ము 38 లక్షల రూపాయల చెక్కును ఆయన భార్య నాగరాణికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ ఐ సురేష్, హెూంగార్డ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు. బంక శ్రీను, E.వెంకటేశ్వర్లు,డి రవిబాబు, సిహెచ్ నాగరాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను జిల్లా మహాసభలు ఆహ్వానించిన టియుడబ్ల్యుజె ఐజెయు జర్నలిస్టులు



**వైరా సూర్య మేజన్ న్యూస్:-**

ఈనెల 24న వైరాలో శబరి గార్డెన్ లో జరిగే టి యు డబ్ల్యూజే ఐజేయు జిల్లా మహాసభలకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను వైరా జర్నలిస్టులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొత్త వెంకటేశ్వరావు, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జున రావు ,ఎక్కిరాల శ్రీనివాసరావు, గొల్లమందల విజయ్, నల్లమోతు శ్రీనివాసరావు సత్తేనపల్లి లక్ష్మాచారి,శ్ ,అక్కిశెట్టి రవితేజ, రేచర్ల నాగరాజు ప్రశాంత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చెయ్యాలి

**- సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రు ని కలిసిన సత్తుపల్లి ఐఎన్టీయూసీ బృందం.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఇటీవల సింగరేణి సంస్థలో డైరెక్టర్ పర్సనల్ , అడ్మినిస్ట్రేషన్ , వెల్ఫేర్ గా నియమింపబడి మొదటిసారి సత్తుపల్లి విచ్చేసిన గౌతమ్ పోట్రు , ఐ.ఏ.ఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టీయూసీ సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ మరియు ఐఎన్టీయూసీ బృందం పూల బొకేతో స్వాగతించి శుభాకాంక్షలు తెలియపరచి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం సాధించుటకు ఐఎన్టీయూసీ యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా సింగరేణిలోనే సత్తుపల్లి నుండి అత్యధికంగా సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా జరుగుతుందని ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి సత్తుపల్లిలో జనరల్ మేనేజర్ నియామకం చేపట్టాలని , జనరల్ మేనేజర్ కార్యాలయం ఏర్పాటు చేయాలని , ఉద్యోగుల కోసం



ఏర్పాటుచేసిన పి.వి.ఎన్ కాలనీలో మౌలిక వసతులు మెరుగుపరచాలని ముఖ్యంగా కమ్యూనిటీ హాల్ , స్విమ్మింగ్ పూల్ , ఓపెన్ జిమ్ మరియు భద్రతా నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు , పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామారావు ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ ఓసి, బాలాజీ ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి , నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ సి.హెచ్.పి నాయకులు కిషన్ రావు , రఫీ , రషీద్ , నాగేందర్ , శ్రీనివాసరావు , నరేందర్ , శ్రీధర్ , మోసిన్ ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## బి.నరసింహామూర్తిని సన్మానించిన:- మున్సిపల్ కమిషనర్ చింతా వేణు



**వైరా సూర్య మేజర్ న్యూస్**

వైరా మున్సిపాలిటి ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ బి. నరసింహ మూర్తి కి మున్సిపల్ మేనేజర్ గా ప్రమోషన్ మరియు వైరా మున్సిపాలిటీ మేనేజర్ గా ఆర్డర్స్ వచ్చిన సందర్భంగా మేనేజర్ నరసింహ మూర్తి కి కమీషనర్ చింతా వేణు,సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ.నరేష్ రెడ్డి, ఏఈ.శ్రీమాన్య , టి పి ఎస్ , ఆర్ ఐ ప్రదీప్, వార్డు ఆఫీసర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి చిన్నారులకు ఏకరూప దుస్తులు పంపిణీ

## -పంపిణీ చేసిన సిడిపిఓ మెహర్ ఉన్నీసా.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ లోని చిన్నారులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ,గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని అందజేసే క్రమంలో, అంగన్వాడి వచ్చే చిన్నారులకు ఏకరూప దుస్తులు ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో గురువారం సత్తుపల్లి సిడిపిఓ మెహర్ ఉన్నీసా మండల పరిధిలోని రేగళ్లపాడు గ్రామంలో గల అంగన్వాడి సెంటర్ లో చిన్నారులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు . 10 మంది బాలురు,10 మంది బాలికలకు ఈ దుస్తులను ఆమె చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న చిన్నారులను అంగన్వాడి సెంటర్లకు పంపించాలని, ప్రభుత్వం అందించే పౌష్టికరమైన ఆహారం తల్లి,పిల్లలు, గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం బాలింతలకు ప్రతిరోజు ఒక స్పూన్ మునగాకు పొడి అందించాలని తెలపగా, అక్కడ



సెంటర్లో మునగాకు పొడి తయారు చేసి గర్భిణీలకు భోజనాన్ని అందజేశారు. మునగాకు పొడిని,దానివల్ల ఉపయోగాలను క్షుణ్ణంగా తెలియజేశారు. ఆమె వెంట సూపర్వైజర్ రజిని,టీచర్ నాగేశ్వరి,ఆయా, చిన్నారులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ.....

## -పాల్గొన్న అధికారులు కాంగ్రెస్ నాయకులు..

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**



చింతకాని మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లకు అధికారులు నాయకులు ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మడుపల్లి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ..ఇంటి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సోంతింటి కలను కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చుతుందన్నారు.. లబ్ధిదారులకు విడతల వారీగా రూ.5లక్షల సాయం అందనుందన్నారు..ఈ కార్యక్రమంలో... ఎంపిడిఓ చుంచు శ్రీనివాసరావు హౌసింగ్ ఏఈ సుప్రియ, గ్రామ కార్యదర్శి, చెన్నకేశవస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు, దేవాలయ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామినాథన్ కమిటీ సిఫార్సులు బుట్ట దాఖలు

## -సీతారామ ప్రాజెక్టు పూర్తితో ఉభయజిల్లాలు సస్యశ్యామలం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

స్వామి నాదన్ సిఫార్సులు పాలకులు పాటించడం లేదని బొంతు రాంబాబు అన్నారు.రైతాంగ ఆత్మహత్యలు, రైతు సమస్యల పరిష్కారం కోసం నాటి కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిటీ ఏర్పాటు చేసిందని కమిటీ సిఫార్సులు పాలకులు బుట్ట దాఖలు చేశారని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు విమర్శించారు. పెనుబల్లి మండల రైతు సంఘం ఆరో మహాసభను రైతు సంఘం మండల అధ్యక్షుడు అరుణ ప్రతాప్ అధ్యక్షతన కారాయిగూడెం గ్రామంలో గురు వారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శు లు బొంతు రాంబాబు, మాది నేని రమేష్ హాజరై య్యారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర, వ్యవసాయ రంగంపై ప్రభుత్వ ప్రోత్సాహం లేక రైతులు ఆర్థికంగా దివాలా తీస్తున్నా రన్నారు. ఇతర దేశాల నుండి వ్యవసాయ ఉత్పత్తులు దిగు మతిచేసుకుంటే, భారతదేశంలో రైతులు పండించిన ఉత్పత్తులు ధర లేక మరింత సంక్షోభంలో రైతాంగం కూరుకు పోతుందన్నారు. అమెరికా వంటి సంపన్నదేశాల్లో వ్యవసాయానికి పూర్తి సబ్సిడీ ఇచ్చి వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వం గిట్టుబాటు ధరతో పాటు, సాంకేతిక పరిజ్ఞానంతో రైతులకు సబ్సిడీ ఇస్తుండగా మన




దేశంలో, భిన్నంగా వ్యవసాయాన్ని ప్రభుత్వం గాలికి వదిలేసింది అన్నారు. రాష్ట్రంలో మంత్రి తుమ్మల ఆహార ధాన్యాల వ్యవసాయ ఉత్పత్తులకు బదులుగా పామాయిల్ సాగు చేయాలని రైతులను ం వల్ల భవిష్యత్తులో ఆహార ధాన్యాలు నిల్వలో ప్రక్కదేశాలపై ఆధార పడాల్సి వస్తుందని ఇక్కడ పండించిన పామాయిల్ కూడా ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ముగ్గురు మంత్రు లు ఉన్న ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణం కొరకు నిధులు కేటాయింపులు వైఫల్యం చెందుతున్నారని ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగితేనే ఉభయ జిల్లాలు సస్యశ్యామలం అవుతాయని సూచించారు.

# తోర్లపాడులో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

## - కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కృషితో మంజూరైన 12 ఇందిరమ్మ ఇళ్ల కు తోర్లపాడు గ్రామంలో గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడి సొంతింటి కలను వమ్ము చేయగా ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ కల నిజమైందన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు ఒక సైనికునిలా పని చేయాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య కృష్ణాపురం మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు గ్రామ శాఖ అధ్యక్షులు నరేడ్ల వెంకటరెడ్డి చేబ్రోలు కృష్ణ షేక్ కన్నం సాహెబ్ వాసిరెడ్డి రవికుమార్ హౌసింగ్ అక్తర్ సెక్రెటరీ శ్రీనివాస రావు కాచిపోయిన శేషు తదితరులు పాల్గొన్నారు

# ఎల్ వి ఆర్ హాస్పిటల్ నందు చిన్న పిల్లల వైద్య సేవలు ప్రారంభం

## - రిబ్బన్ కట్ చేసి సేవలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, మెచ్చ

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి పట్టణంలోని వనమా వాసు యొక్క ఎల్ వి ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు చిన్న పిల్లల వైద్య విభాగాన్ని గురువారం నాడు ఘనంగా ప్రారంభించినారు. ఈ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎల్ వి ఆర్ డాక్టర్లు వనమా లక్ష్మణ్ సాయి, వనమా ప్రత్యూష మాట్లాడుతూ తమ ఆస్పత్రిలో అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 18ఏళ్ల వయస్సు వరకు, అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య సేవలు అందుతాయి పిల్లల కోసం ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య సేవలు అందించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకంరాజు, వల్లభనేని పవన్ పర్వతనేని వేణు, గండ్ర రఘు, నడ్డి ఆనందరావు, మిద్దె శీను, అక్షింతల చంటి, పుచ్చ వెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ కృష్ణ తదితరులున్నారు.

# పఠాన్ మధార్ ఖాన్‌కు నివాళులర్పించిన

## :- టి పి సి సి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, పువ్వాళ్ళదుర్గాప్రసాద్

**వైరా సూర్య మేజర్ న్యూస్:-**





వైరా మున్సిపాలిటీ 13వ వార్డు కు చెందిన పఠాన్ మధార్ ఖాన్ మృతి చెందిన విషయం తెలుసుకొని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ .వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, ఏదునూరి సీతారాములు, సయ్యద్ అన్వర్, బోళ్ల గంగారావు. పమ్మి అశోక్,షేక్ అంజాత్ షేక్ మోసిన్,సయ్యద్ ఆరిఫ్, పఠాన్ జానీ, నిజాం, సైదా, తదితరులు నివాళులర్పించినవారిలోవున్నారు.

# దశదినకర్మకు హాజరైన సండ్ర

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**




సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పెనుబల్లి మండలంలో గురువారం పర్యటించారు. వియ్యం బంజర గ్రామానికి చెందిన గోగినేని రంగారావు కుమారుడు, ఎలమర్తి శ్రీనివాసరావు అల్లుడు గోగినేని సురేష్ మృతి చెందారు. సప్తపదిఫంక్షన్ హాల్లో జరిగిన సురేష్ దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలు లేసి నివాళులు అర్పించారు. పెనుబల్లి బీసీ కాలనీకి చెందిన మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ గౌస్ తండ్రి సలాం సాహెబ్ ని సండ్ర పరామర్శించారు. చాతి నొప్పితో బాధపడుతూ చికిత్స అనంతరం సలాం సాహెబ్ ను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కనగాల సురేష్ బాబు, కనగాల వెంకట్రావు, చెక్కిలాల మోహన్ రావు, చెక్కిలాల లక్ష్మణరావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, కొప్పుల గోవిందరావు, తేజవత్ తావు నాయక్, బెజవాడ కోటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇస్తే మడెం తిప్పము- పొంగులేటి



**– కదం తొక్కుతున్న మహిళలకు అభినందనలు, – పది సంవత్సరాల్లో చేయలేని అభివృద్ధి 18 నెలలో చూపించాం.**
**– పార్టీలతో సంబంధం లేదు ప్రతి ఒక్క పేద ప్రజలకి సంక్షేమ పథకాలు అందుతాయి.**
**– అన్నా అంటే నేనున్నా అంటారు శీనన్న – ఎమ్మెల్యే మట్టా, – మహిళలను కోటీశ్వరాలు చేయటమే లక్ష్యం – ఎమ్మెల్యే మట్టా.**
**నీతి నిజాయితీతో పని చేసే వారే మాకు అవసరం – డాక్టర్ మట్ట. , – ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ఎమ్మెల్యే మట్టా రాగమయి , డాక్టర్ మట్టా దయానంద్**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి పట్టణం లోని రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్లో గురువారం నాడు సత్తుపల్లి నియోజకవర్గ మహిళా ఉన్నతి– తెలంగాణ ప్రగతి లో భాగంగా ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనన్న, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దయానంద్ విజయకుమార్ లు పాల్గొన్నారు. ఈ సంబరాలలో మహిళలతో అంగరంగ వైభవంగా కోలాహలంగా ఆనందోత్సాహాల నడుమ అద్భుతంగా ఇందిరా ల శక్తి సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా పొంగినేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి చేతుల మీదుగా వడ్డీ లేని రుణాల చెక్కులు మహిళా లబ్ధిదారులకు లోన్ బీమా, ప్రమాద బీమా చెక్కులు మహిళలకు అందించడం జరిగింది అనంతరం నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు రెవిన్యూ మరియు గ్రహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మన సత్తుపల్లి నియోజకవర్గం లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పూర్తి కార్యక్రమంలో ఈ రాష్టంలోనే మన సత్తుపల్లి నియోజకవర్గం ముందుండటం మన అందరి అదృష్టం అని నా వెంట అన్నలా ఉంటూ ఒక చెల్లెలుగా నాకు తోడుగా ఉంటూ ఇచ్చిన మాట ప్రకారం మన సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తున్న పొంగులేటి శ్రీనన్న కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. మట్టా దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న రుణాలు తీసుకొని వాటి ద్వారా ఏ రంగాల్లో పెట్టుబడి పెట్టాలో, వాటి ద్వారా మహిళలు వారి కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఎంతో పురోహిత సాధించాలని, మహిళలు ఈ లోకంలో మహారాణులుగా , ఎదగటానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇక మరెన్నో రూపంలో సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేసినారు. పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఒక్క సత్తుపల్లి నియోజక వర్గంలోనే సుమారు 5 కోట్లు 60 లక్షలు రూపాయల వరకు మహిళా శక్తులకు అందించడం జరిగిందని భారతదేశ చరిత్రలోనే అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ లేని విధంగా పేద ప్రజలు సొంత ఇంటి కల నెరవేర్చడానికి 5 లక్షలు రూపాయలు ఇంటి నిర్మాణానికి విడతల వారీగా అందించడం మామూలు విషయం కాదని, గ్రామాల్లో పట్టణాల్లో పేద ప్రజల ఇంట ఇందిరమ్మ ఇల్ల పండుగ వాతావరణం నెలకొందనిగత టిఆర్ఎస్ పార్టీ పాలన కాలంలో మహిళలు ఆర్థికంగా ఆదుకునే నాథుడే లేడని, వడ్డీ లేని రుణాలు ఇచ్చే దిక్కేలేదని, ఇంకా ఇల్లు పరిస్థితి ఆ దేవుడికే తెలుసు అని టిఆర్ఎస్ పార్టీపై ధ్వజమెత్తినారు. సంవత్సరాల తరబడి నిరీక్షణ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్కొక్క పథకాన్ని పేద ప్రజలకు అందిస్తూ ఈరోజు రేషన్ కార్డులను కూడా ఈ తెలంగాణ రాష్టంలో లబ్ధిదారులకు అందిస్తున్నాం అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పార్టీ ఏదైనా ప్రతి ఒక్క పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వ పథకాలు పక్కాగా అందుతాయి అని ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన ప్రతి మాటను తూచా తప్పక నెరవేర్చుతామని, బీఆర్ఎస్ పాలనలో మిగులు బడ్జెట్ గల రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని అన్నారు. బీఆర్ఎస్ సర్కారు పేదల కోసం కనీసం సన్న బియ్యం పథకాన్ని కూడా ప్రవేశపెట్టలేదని, పది సంవత్సరాల్లో 90,000 డబుల్ బెడ్రూమ్ ఇల్లు నిర్మిస్తే, కేవలం 60,000 ఇల్లు మాత్రమే పూర్తి చేశారని వారి చేతగాని పాలనకు ఇదే నిదర్శనం అనిఅన్నారు. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని, పేదల కోసం ప్రతి ఇంటికి రూ. 5 లక్షలతో



ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని ప్రకటించారు. మహిళల ఆర్థిక సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిర మహిళా శక్తి కార్యక్రమం చేపట్టిందని, డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు పొంది చిన్న చిన్న వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవాలని మంత్రి సూచించారు. రాబోయే రోజుల్లో పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్లు, ఆర్టీసీ అద్దె బస్సులు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మత్తులు, రైస్ మిల్లుల నిర్వహణలో మహిళలకు అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన నిరుపేద మహిళలకు డ్వాక్రా గ్రూపుల ద్వారా రూ. 1 లక్ష రుణం మంజూరు చేస్తామని, ఈ అవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ, కల్లూరు ఆర్డీవో రాజేందర్ గౌడ్, స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవో, మెప్మా, డిఆర్డిఏ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల మహిళలు, ఆర్పీలు పాల్గొన్నారు.

# భారమైన సంక్షేమ పథకాలు అమలు - మంత్రి పొంగులేటి

**– పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.**
**– మొదటి విడతలో 4.2 లక్షల ఇందిరమ్మ ఇల్లు**
**– పంచాయితీ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి**
**– కాంగ్రెస్ గూటికి సీనియర్ బిఆర్ఎస్ నేత**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం చెయ్యలేనిది చేయగలిగి ఉండి పేదవాడి కష్టాలు నెరవేర్చాలన్న ఆలోచన రహితంగా పేదవాడి కోసం ఏమీ చేయలేదని పేద వాడి కలలను ఇందిరమ్మ ప్రభుత్వం 10 నెలలలో నెరవేర్చిందని మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రెవెన్యూ, హౌసింగ్, చార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పెనుబల్లి మండలంలో గురువారం పర్యటించారు. పాత కుప్పెనగుంట్ల గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పంచాయితీ కార్యాలయ నూతన భవనాన్ని స్థానిక శాసనసభ్యులు మట్టరాగమయి దయానంద్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి పొంగిలేటి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ప్రభుత్వంలో పది నెలలలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని అన్నారు. రూ.500 లకే గ్యాస్, ఉచిత కరెంటు, రేషన్ కార్డులు, సన్న బియ్యం సరఫరా, మహిళలకు ఉచిత ప్రయాణం, గ్రామాలలో వేలకోట్లతో అభివృద్ధిని ఇందిరమ్మ ప్రభుత్వం ఇప్పటికే చేసిందని అన్నారు. నియోజకవర్గానికి మొదటి విడతగా ఐదు వేల ఇళ్లను ఇచ్చి పేదింటి సొంత ఇంటి కలను నెరవేర్చిందని అన్నారు. 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇల్లు మొదటి విడతలో మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రూ. 17 వేల కోట్లు పంట రుణమాఫీ చేస్తే 10 నెలలలో రూ. 21 వేల కోట్లు పంట రుణమాఫీ చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వాన్నిదని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న రకం దాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలిపారు. మరింత అభివృద్ధి కోసం రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బనపల్లి మండల సీనియర్ రాజకీయ నాయకులు బిఆర్ఎస్ పార్టీ అగ్రనేత కందిమల్ల వెంకట సత్యనారాయణ అలియాస్ పుటియ్య మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి పొంగులేటి కాంగ్రెస్ కండువాని కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ.. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తే సత్తుపల్లి నియోజకవర్గానికి అదనంగా 1500 ఇల్లు ఇవ్వడం జరిగిందని మంత్రి పొంగిలేటి వలనే ఇది సాధ్యమైందని ప్రజల తరపున మంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పేదవాడు కలలు కన్నా సొంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చిందని వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతున్నామని



తెలిపారు. తమను ఆదరించి ఇష్టంగా గెలిపించినట్లే రాబోవు స్థానిక ఎన్నికల్లో కూడా ఇదే అభిమానంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె కోరారు. అనంతరం హరిత మహోత్సవంలో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నూతన పంచాయితీ భవనం వద్ద మొక్కను నాటారు. పలు సమస్యలపై మంత్రి పొంగిలేటికి ప్రజలు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ఆర్డీవో రాజేందర్, తహసిల్దార్ నారాయణమూర్తి, ఎంపీడీవో అన్నపూర్ణ, పంచాయతీ కార్యదర్శి తేజవత్ శారద, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, రాజబోయిన కోటేశ్వరావు, పసుమర్తి విశ్వనాథ్, షేక్ కరిముల్లా, మేకతొట్టి కాంతయ్య, ఈడా కమలాకర్, గూడూరు మాధవరెడ్డి, అలుగోజు చిన్నస్వామి, వంకాయలపాటి పవన్ కుమార్, పిల్లి నవజీవన్, కొప్పుల వెంకటేశ్వరరావు, కొప్పుల రాంబాబు, పోతంరాజు కిషోర్, కర్రి కమలాకర్, మిట్టపల్లి కిరణ్ కుమార్, శీలం వెంకటరెడ్డి, దొంతు మాధవరావు, మల్లెల రాజా, కే లోతు సురేష్ నాయక్, కావిటి శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంకల్పించాడు..సాధించాడు

-కర్షకుడి నీటి కష్టాలకు స్వస్తి పలికిన తుమ్మల
-పచ్చని పొలాల్లో పరవళ్ళు తొక్కుతున్న గోదావరి
-రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా జిల్లాలోకి గోదావరి జలాలు
-ఎన్నెస్పీ 21 ఎంబీసీ లో 13 కిలోమీటర్లు వెనక్కు పరవళ్లు తొక్కిన గోదావరి, -సంబరాలు చేసుకుంటున్న రైతన్నలు



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:-**
అపర భగీరథుడు,కర్షక రక్షకుడైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో పచ్చని పొలాల్లో గోదారమ్మ పరవళ్ళు తొక్కుతుంటే ఖమ్మం జిల్లా రైతన్నలు ఖుషి అవుతున్నారు.ఇకపై ఖమ్మం జిల్లా రైతాంగానికి సాగు నీటి కష్టాలు ఉండవు,జిల్లా రైతాంగం సాగు నీటి కోసం యుద్దాలు చేయాల్సిన పని లేదు,సాగునీటి కోసం ఆందోళనలు,ఉద్యమాలు చేయాల్సిన పని లేదు.సాగు నీరు వదిలిపెట్టమని కనిపించిన అధికారి కాళ్లు పట్టుకోవాల్సిన పని అసలే లేదు.ఇక పై ఏడాది పొడవునా ఖమ్మం జిల్లాలో ఒక వైపు నుంచి కృష్ణా మరొక వైపు నుంచి గోదావరి జలాలు ప్రవహించబోతున్నాయి.ఇప్పటి వరకు బీళ్లుగా పడి ఉన్న భూములు ఇకపై పచ్చని పంటల తో కళకళలాడబోతున్నాయి.ఖమ్మం జిల్లా కృష్ణా,గోదావరి జలాలతో సశ్యశ్యామలం కాబోతోంది.ఖమ్మం జిల్లా రైతాంగం సాగునీటి కష్టాలకు శాశ్వత విముక్తి లభించింది. ఇంతకాలం చెంతనే గోదావరి ప్రవహిస్తున్నా,లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతున్నా,చుక్క నీరు కూడా వ్యవసాయానికి వినియోగించుకోలేని దుస్థితి ఖమ్మం జిల్లా రైతాంగానిది. ఉత్తుంగ తరంగ ఘోషతో ఉవ్వెత్తున ఎగసిపడుతూ ఖమ్మం జిల్లా ను ఒరుసుకుంటూ వెళుతున్న గోదావరి ని చూస్తూ ఉండటం తప్ప చుక్క నీరు కూడా వినియోగించుకోలేక పోయారు. దశాబ్దాల తరబడి ఖమ్మం జిల్లా రైతాంగం గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారు. గోదావరి జలాలలో పసిడి పంటలు పండించాలని కలలు కంటున్నారు. ఇప్పుడు ఆ కల నిజమయింది. దశాబ్దాల స్వప్నం సాకారమయ్యింది. రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఖమ్మం జిల్లా లో గోదావరి జలాలు పరవళ్లు తొక్కుతున్నాయి. వృధాగా పోతున్న గోదావరి జిలాలను ఒడిసి పట్టి ఖమ్మం జిల్లా రైతాంగాని కి అందించటం కోసం మంత్రి తుమ్మల చేసిన కృషి ఫలించింది. తుమ్మల సంకల్పంతో ఖమ్మం జిల్లా రైతాంగం సాగునీటి కష్టాల కు శాశ్వత విముక్తి లభించింది.ఎన్నికల సమయంలో తుమ్మల స్పష్టంగా చెప్పారు.గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా రైతాంగం పాదాలు కడుతానని..సీతారామ ప్రాజక్టు ద్వారా గోదావరి జలాలలను ఖమ్మం జిల్లా రైతాంగానికి అందించటం తన జీవిత లక్ష్యమని తుమ్మల చెప్పారు.ఆయన చెప్పిన విధంగా నే నేడు గోదావరి జలాలలు ఖమ్మం జిల్లాలో పరవళ్లు తొక్కుతున్నాయి.జిల్లాలోని బీడు భూములలో గోదావరి జలాలలు పరుగులు పెడుతున్నాయి. కేవలం 75 కోట్ల రూపాయల వ్యయంలో రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లా కు తరలించే విధంగా తుమ్మల రాజీవ్ లింక్ కెనాల్ కు రూపకల్పన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాజీవ్ కెనాల్ గురించి వివరించి ఆయను ఒప్పంచారు.ఆతరువాత తుమ్మల సాగు నీటి రంగ నిపుణులతో చర్చిచారు.అధికారులతో సంప్రదించారు.తన ఆలోచనలను ఆచరణలో పెట్టారు.గత ఏడాది 13న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,జలవనరుల శాఖా మంత్రి ఉతమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజీవ్ లింక్ కెనాల్ కు శంఖస్థాపన చేశారు.కేవలం 75 కోట్ల తో రాజీవ్ లింక్ కెనాల్ పనులను పూర్తి చేయించి,రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలలు 145 కిలోమీటర్లు గ్రావిటీ ద్వారా ప్రవహింపజేసి వైరా రిజర్వాయర్ కు తరలించారు.వైరా రిజర్వాయర్ తోపాటు పెనుబల్లి మండలం లంకాసాగర్, తల్లాడ, జూలూరుపాడు, ఏన్కూరు, సత్తుపల్లి, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు మండలాలకు 1800 క్యూసెక్కుల గోదావరి జలాలలను తరలి స్తున్నారు. సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ మోటార్లు ఆన్ అవ్వ డంతో రాజీవ్ కెనాల్ లో గోదారమ్మ పరవళ్లతో వైరా రిజర్వాయర్ కు, అక్కడ నుంచి సాగర్ ఆయకట్టు కు గోదావరి జలాలు చేరిన వేళ రైతాంగం గోదారమ్మ కు పూజలు చేస్తూ.. రేవంత్ సర్కార్ ను మంత్రి తుమ్మల పై ప్రశంసలు కురిపిస్తున్నారు.ఆశ్చర్యకరంగా రాజీవ్ లింక్ కెనాల్ నుంచి ఎన్నెస్పీ కెనాల్ లో ప్రవేశించిన గోదావరి జలాలు ఎన్నెస్పీ 21 ఎంబిసీ లో 13 కిలోమీటర్లు వెనక్కి (రివర్స్) లో ప్రయాణించి వైరా రిజర్వాయర్ లో కలుస్తున్నాయి.సీతారామ పంప్ హౌస్ నుంచి 145 కిలోమీటర్లు ప్రవహించిన గోదావరి జలాలు రాజీవ్ కెనాల్ ను ఎన్నెస్పీ 21 మెయిన్ బ్రాంచ్ కెనాల్ వద్ద అనుసంధానం చేశారు.దీంతో గ్రావిటీ పై గోదావరి జలాలు అత్యంత సులువైన మార్గం లో అతి తక్కువ ఖర్చుతో ఖమ్మం జిల్లా లో లక్షా ఇరవై ఐదు వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు తుమ్మల నాగేశ్వరరావు ప్రణాళిక రచించారు. ప్రణాళిక రచించ టమేకాదు పనులను ప్రారంభించి శరవేగంగా ఆ పనులు పూర్తి చేసి నేడు రైతాంగానికి గోదా వరి జాలాలను అందించారు. కాలువలలో ప్రవహిస్తున్న గోదావరి జలా లను చూసి రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నామని తాము బతికి ఉండగా తమ పంటచేలలో గోదావరి జలాలను చూస్తమను కోలేదని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు తో పాటు రేవంత్ సర్కార్ కు రైతులు కృతజ్ఞతలు చెబుతున్నారు.ఇకపై ఏడాది పాటు సాగర్ ఆయ కట్టు తోపాటు యావత్ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు సాగునీటి వియోగానికి అందబోతున్నాయి.365 రోజులు రైతాంగం రెండు పంటలు పండించబోతున్నారు.బీడు భూములన్నీ పచ్చని పంటలతో విరాజిల్లబోతున్నాయి. యావత్ ఖమ్మం జిల్లా సశ్యశ్యామలం కాబోతోంది. తాను రైతాంగానికి ఇచ్చిన మాట కోసం....తన ప్రాంతం....తన జిల్లా......తన రైతాంగం తనను నమ్మకున్న జనం కోసం....ఆను రైతాం గానికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవటం కోసం తుమ్మల అవిశ్రాంతంగా కష్టపడ్డారు. రేయనకా పగలనకా కాలువలపై తిరిగి పనులు పూర్తి చేయించారు. అధికారులను పరుగులు పెట్టించారు. ముఖ్యమంత్రిని ఒప్పించి జిల్లా మంత్రులను, నాయకులను సమన్వయపరచి రాజీవ్ లింక్ కెనాల్ నిర్మాణం శరవేగంగా పూర్తి చేయించారు. నేడు గోదావరి జలాలు ఖమ్మం జిల్లా బీడు భూములలో నాట్యం చేస్తున్నాయి, పరవళ్లు తొక్కుతున్నాయి. గోదావరి కృష్ణా నదుల అనుసంధానం కోసం నాలుగు దశాబ్దాలుగా భగీరథ ప్రయత్నం చేసిన తుమ్మల నాగేశ్వరరావు ఎట్టకేలకు భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులు తో తన కల సాకారం చేసుకున్నారు....రాజకీయ ప్రత్యర్ధులు ఇంటా బయటా ఇబ్బందులు పెట్టినా ఆరోపణలు చేసినా మౌనంగా భరించి లక్షలాది మంది రైతాంగం కు మేలు చేసేందుకు పట్టుదలతో ముందుకు సాగారు. తుమ్మల చరిత్రలో అపర భగీరథుడు గా నిలిచారు..గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు చేరి కృష్ణా బేసిన్ లో ని సాగర్ ఆయకట్టుకు చేరుకోవటంతో గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం పూర్తియింది..... మంత్రి తుమ్మల సంకల్పం నెరవేరించి. ఆయన రాజకీయ లక్ష్యం నెరవేరింది....ఆయన జీవిత ఆశయం పూర్తియింది......!



## మైనారిటీ నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఉపాధి

-మైనారిటీ జిల్లా అద్యక్షులు ఎండి. యాకూబ్ పాషా



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)-**మైనారిటీ సంక్షేమ శాఖ పరిధిలో గల మైనారిటీ స్టడీ సర్కిల్ వారు నిరుద్యోగ మైనారిటీ యువతకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీస్, ఇన్సూరెన్స్ రంగాల్లో అందిస్తున్న ఉచిత శిక్షణ, ఉపాధి పథకానికి అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అద్యక్షులు ఎండి. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో కోరారు. డిగ్రీ లేదా పిజీలలో 50శాతం మార్కుల అర్హత కలిగి ఉండి, 26 సంల లోపు వయస్సు కలిగి కుటుంబ వార్షిక ఆదాయం రూ. 5 లక్షల లోపు కలిగి ఉన్నవారు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల ముస్లీం, క్రైస్తవులు, సిక్కులు, జైన్, పార్శీలు, భౌద్ద అభ్యర్థులు ఆగస్ట్ 18 లోపు తమ దరఖాస్తులను హైద్రాబాద్ మైనారిటీ సర్కిల్ కార్యాలయంలో లేదా జిల్లాలలో గల మైనారిటీ సంక్షేమాధికారి కార్యాలయాల్లో అందజేయాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 8520860785, 040 23236112 లలో సంప్రదించాలన్నారు.

## సికిల్ సెల్ స్క్రీనింగ్ చేయించుకోవడం తప్పనిసరి...

- వైద్యాధికారి ప్రియాంక..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
సికిల్ సెల్ వ్యాధిని ముందుగా గుర్తించేం దుకు విద్యా ర్థులు స్క్రీనింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని ఎర్రగు ంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రియాంక సూచించారు. మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎర్రగుంట పిహెచ్సి ఆధ్వర్యంలో విద్యార్థులకు సికిల్ సెల్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి, మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సైకిల్ సెల్ వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవడానికి సులభంత్రం అవుతుందని తెలిపారు. 18 వ తారీకునా మండలంలోని అన్ని పాఠశాలలోని ఎస్టీ విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా సికిల్ సెల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యా వనరుల శాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ కు మొక్కులు చెల్లించుకున్న గ్రామస్తులు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-**
మండలపరిధిలోని మొండికుంట గ్రామ పంచాయతీ పరిధిలో ఎటువంటి బిజీ కొత్తూరు గ్రామ రైతులు ప్రజలు సకాలంలో వర్షాలు పడాలని రైతులు పాడిపంటలతో నిండుగా ఉండాలని, తుమ్మలచెరువు ప్రాంతంలో ఉన్నటువంటి కట్టమైసమ్మకు, ఆంజనేయ స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మొండి కుంట గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, గ్రామ పెద్దలు కొల్లు ఉప్పల్ రెడ్డి, మిట్ట కంటి వెంకటరెడ్డి, సోమ రాజేష్ రెడ్డి, పోడియం సీతయ్య, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ

- రికార్డుల నిర్వహణ పట్ల హర్షం



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-**
జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ గురువారం సందర్శించారు. అసిస్టెంట్ కలెక్టర్ హెూదాలో వివిధ శాఖలలో ఆరు రోజుల శిక్షణ నిమిత్తం ఆయన జిల్లా పరిషత్ పరిధిలోని వివిధ విభాగాల పనితీరు, ఇతర అంశాలకు సంబంధించిన వివరాలు జిల్లా ప్రజా పరిషత్ సీఈవో బి.నాగలక్ష్మి, డిప్యూటీ సీఈవో కె.చంద్రశేఖర్ లను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది నిర్వహిస్తోన్న వివిధ విభాగాలకు చెందిన ఫైళ్లను తెప్పించి ఆయా విభాగాల పనితీరును అధికారులు ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మకి చూపించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో రికార్డుల నిర్వహణ పట్ల వారు సిబ్బందిని అభినందించారు.

# గిరిజనులపై అటవీ అధికారుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..

### –వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ..లకావత్ గిరిబాబు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి (కారేపల్లి జూలై 17)మండలం ఎర్ర బోడు గ్రామంలో ఆదివాసీ గిరిజనులపై ఫారెస్టు అధికారుల దాడిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు తెలిపారు. ఒక ప్రకటనలో ద్వారా మాట్లాడుతూ.. ఇది పూర్తిగా అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వ దాడిగా తెలుస్తుందని, గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న నాడు ఆదివాసీ గిరిజనులకు 4 లక్షల ఎకరా లకు పైగా పోడు భూముల పట్టాలు ఇచ్చిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి మాత్రమే దక్కుతుందన్నారు.ఇలాంటి ఘటనలు మరోసారి పున రావృతం అయితే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తెలిపారు.ఈ దాడిపై ఎస్టీ కమిషన్కు, మానవ హక్కుల కమిషన్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్కు త్వరలో ఫిర్యాదు చేయనున్నామని పేర్కొన్నారు.

# పకడ్బందీగా భూభారత చట్టం అమలు చేయాలి

### – ఖమ్మం అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



ప్రభుత్వం రైతుల కోసం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని పకడ్బ ందీగా అమలు చేయాలని ఖమ్మం అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి అధికారులు ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్ కార్యాల యాన్ని ఆయన సం దర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో భూభా రతి రెవిన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలిస్తూ నిర్ణీత గడువులోపు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాల న్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఆటంకాలు తలెత్తితే తమ దృష్టికి తీసుకు రావాలని అధికారులకు సూచించారు. భూభారతి చట్టం అమలులో మిగతా జిల్లాల కంటే ఖమ్మం జిల్లా ముందంజలో ఉండే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం రమాదేవి, గిర్ధావర్ లు మఠం నవీన్ కుమార్, మైథిలి, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

గురువారం నాడు అసిస్టెంట్ కలెక్టర్ లోకల్ బాడీ శ్రీజ సత్తుపల్లి మండలంలోని జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ మరియు ప్రాథమిక పాఠశాల రేజర్ల రెండు పాఠశాలలు ను సందర్శించారు . ఈ రెండు పాఠశాలల్లో విద్యా బోధన ప్రక్రియను పరిశీలించి పాఠశాలల్లో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను, పాఠశాల మౌలిక వసతులను పరిశీలించారు . అనంతరం మధ్యాహ్న భోజన పథక అమలుతీరును పరిశీలిస్తూ పిల్లలతో పాటు క్రింద కూర్చొని భోజనం చేశారు . గత సంవత్సరం కంటే ప్రభుత్వ పాఠశాలలు అడ్మిషన్స్ లు పెంచినందుకు పాఠశాల ఉపాధ్యాయులను మరియు ఎంఈఓ ను అభినందించారు.

# పాలకుల వైఖరిని యువత ఎండగట్టాలి

### – ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర
### – ముత్తగూడెంలో అట్టహాసంగా 13వ మండల మహాసభ
### – ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**





ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ...పెత్తందారుల చేతిలో ప్రభుత్వాలను కీలుబొమ్మలుగా మార్చిన పాలకుల వైఖరిని ప్రజాక్షేత్రంలో యువత ఎండగట్టాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర పిలుపుని చ్చారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ముత్తగూడెం డివిజన్లోని సావిటి సెంటర్లో అఖిలభారత యువజన సమాక్య (ఏఐవైఎఫ్ ) 13వ మండల మహాసభను అట్టహాసంగా నిర్వహించారు. తొలుత అక్కడ పురవీధుల్లో డప్పు శబ్దాలతో ర్యాలీని ఘనంగా నిర్వహించారు. అలాగే అక్కడ ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, యువజన సంఘం జెండాని ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధినేని కర్ణ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఘనపరపు ఉపేందర్, దేవరపల్లి వెంక టకృష్ణ, కళ్లెం భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లా డారు... 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఓటు హక్కు, హక్కులు ఏఐవైఎఫ్ చేసిన పోరాట ఫలితంగానే లభించింది అన్నారు. కానీ ప్రభుత్వాలు యువత ఓట్లను కేవలం అధికార పీఠాన్ని ఎక్కించ ేసాధకులుగా మాత్రమే చూస్తున్నాయని ద్వజమెత్తారు. భారతదేశంలో 60 శాతం మంది ఉన్న యువతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెల నుంచి పట్టణాల దాకా గంజాయి, డ్రగ్స్ వ్యాప్తి చెందడంతో పాటు సెల్ఫోన్ సైతం యువతను పెడదోవ పట్టిస్తుందన్నారు. కావున ఏఐవైఎఫ్ యువకులు యువతను చైతన్య పరుస్తూ ఇటువంటి తప్పుడు పద్ధతులపై గలమత్తాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ఆపరేషన్ కగర్ పేరుతో కేంద్ర ప్రభుత్వం అడవులలోని 36 రకాల ఖనిజ సంపదను కొల్లగొట్టేందుకే నక్సలైట్లను హతమారుస్తున్నట్లు ఆరోపించారు. అంతేకాకుండా తమ అధికార వాంఛతో ప్రజల మధ్య వైశాల్యాలు రెచ్చగొడుతూ మతోన్మాదం సృష్టిస్తుందని దుయ్యబట్టారు. ప్రధాని మోడీ ఈ దేశానికి అత్యంత ప్రమాదకరమైన వ్యక్తిగా పరిగణించాడని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ కలిపి 63 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్ పాషా, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు ఉసికల రవి , కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, అజ్మీర రామ్మూర్తి ,నాయక్, జిల్లా సమితి సభ్యులు ఉన్నం రంగారావు , యడ్లపల్లి శంకరయ్య, చెరుకుపల్లి భాస్కర్, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల కింద సాగునీటి విడుదలకు వారబందీ విధానం ఉపసంహరించుకోవాలి

### –తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు
### –ఘనంగా తోట గోపయ్య 20 వర్ధంతి

**వైరాసూర్యమేజర్ న్యూస్ః**



వానాకాలంలో సాగునీటి ప్రాజెక్టుల కింద ఆయకట్టు కు నీటి విడుదలలో వారాబందీ విధానం అమలు చేయాలని నీటిపారుదల శాఖ ఈ ఎన్ సి( జనరల్) మహ్మద్ అంజద్ హుస్సేన్ జారీ చేసిన ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం వైరా మండలం ఖాన్నపురం లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు తోట పెద్ద గోపయ్య 20 వర్ధంతి ఘనంగానిర్వహించారు. ఈసందర్భంగాతెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబుమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో వరి సాగు పై కుట్రలు జరుగుతున్నాయని అన్నారు, దేశంలో వరి ఉత్పత్తి లో తెలంగాణ నెంబర్ వన్ స్థానం లో ఉంది అని అన్నారు, ప్రస్తుతం వానాకాలం సీజన్లో వరి నాట్లు కు ముందే వారబందీ విధానం అమలు చేస్తే రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుంది అని అన్నారు, వరి నాట్లు పూర్తి అయి, పులక తిరిగే వరకు అన్ని ప్రాజెక్టుల కింద నిరంతరాయంగా సాగు నీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో ఖాన్నపురం కి ప్రత్యేక చరిత్ర ఉందని పోరాట కాలంలో గ్రామానికి చెందిన ముగ్గురు యువ కిరణాలు ప్రాణాలు కోల్పోయారు అని అన్నారు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో తుపాకీ గుండు తగిలి ప్రాణాపాయ స్థితిలో లోకి వెళ్ళిన తోట గోపయ్య,ఎర్రజెండా తోజీవితంకొనసాగించిన ధన్యజీవి అన్నారు, సిపిఎం మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మాణం చేస్తామని అన్నారు ,కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తోట నాగేశ్వరరావు, గాలినరసింహారావు,తోట రాజ్యాలు, మండల కమిటీ సభ్యులు శీలం విష్ణువర్ధన్ రెడ్డి, మహిళ సంఘం జిల్లా కమిటీ సభ్యులు తోట కృష్ణవేణి, రాధా, ఉసేన్, సైదులు, కృష్ణయ్య ,గోపమ్మ,గౌరమ్మ పాల్గొన్నారు.

# మండల కార్యదర్శిగా కొమ్మినేని సుధాకర్



### –పెనుబల్లి మండల సిపిఐ నూతన కమిటీ ఎన్నిక.

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 9వ మండల మహాసభ లింగగూడెం గ్రామంలో నిర్వహించారు.ఈ మహాసభకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రజా సమస్యలపై మండల మహాసభలో చర్చించారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల కార్యదర్శిగా కొమ్మినేని సుధాకర్ ను మరోసారి ఎన్నుకోవడం సిపిఐ పార్టీ అగ్ర నేతలు తెలిపారు. సహాయ కార్యదర్శులుగా చిల్లి ముంత ముత్తారావు, సరియం నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా పొదిల భాస్కరరావు, లక్ష్మణరావు, పిఎసిఎస్ డైరెక్టర్ పద్దం జోగయ్య సవలం సునీత, వట్టం శ్రీను, పైదా వెంకటేష్ కమిటీ సభ్యులుగా మంచాల కుటుంబరావు పైదా కిరణ్, కారం రాము లు, పద్దం లక్ష్మి పద్దం దేవి,పుల్లయ్య ను ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా కొమ్మినేని సుధాకర్ మాట్లాడుతూ సిపిఐ మండల కార్యదర్శిగా మరోసారి అవకాశం కల్పించినందుకు పార్టీ సభ్యులకు నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్మిస్తామని ఈ సంద ర్భంగా తెలిపారు. ఈనెల 19 20 తేదీల్లో మధిరలో ఖమ్మం జిల్లా మహాసభలు జరగనున్నాయని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత అత్యంత కీలకం

## ఖమ్మం అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థుల ఆరోగ్యంతో పాటు పరిశుభ్రత అత్యంత కీలకమని ఖమ్మం అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. తరగతి గదు లతో పాటు, వసతి, వంట గదులు, మెస్ లను పరిశీలించడమే కాక వంట తయారీకి ఉపయోగిస్తున్న సరుకుల నాణ్యత పై ఆరా తీశారు. విద్యార్థులు ఉత్తమ బోధనతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. పాఠశాలలోని చదువులు, వసతులు, సమస్యలు తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. వర్షాకాలం అయినందున విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాల ప్రక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రిన్సిపాల్ పాసంగులపాటి పద్మావతిని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహం చుట్టూ ప్రహరీ గోడను లేకపోవడంతో విద్యార్థునులు ఇబ్బందులు పడుతున్నారని, తరగతి గదుల్లో అక్కడక్కడ స్లాబు పై పెచ్చులు ఊడి పడుతున్నాయని, దీంతో వర్షాకాలంలో తరగతి గదుల్లోని స్లాబ్ లకు నీటి చెమ్మలు వస్తున్నట్లు తెలిపారు. సమస్యలపై అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. గురుకుల పాఠశాలలో పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పాసంగులపాటి పద్మావతి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ ఫీజులను పెంచవద్దు

**-పాలిటెక్నిక్ విద్యార్థులందరికి అందరికిప్రభుత్వమే ఫీజులు చెల్లించాలి,-ప్రభుత్వం ఫీజులు పై స్పష్టత ఇవ్వాలి**
**-ఫీజులను తగ్గించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం**
**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్**




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం నగరం ముఖ్య కార్యకర్తల సమావేశం నగర కేంద్రంలోని సుందరయ్య భవనంలో జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులపై రోజురోజుకు ఫీజుల భారం మోపుతుందని పాలిటెక్నిక్ విద్యార్థుల కౌన్సిలింగ్ ఫీజులను ఖరారు చేయలేదనీ ఇన్ని రోజుల కౌన్సిలింగ్ వాయిదా వేశామని చెప్పిన ప్రభుత్వం ఫీజులను పెంచే సీట్ల అలాట్మెంట్ చేయడం సిగ్గుచేటు అని ప్రభుత్వం ఒక్కసారిగా 14,900 నుండి 39,100 రూపాయల వరకు ఫీజులను పెంచి విద్యార్థులపై 161 శాతం భారం మోపడం దుర్మార్గపు చర్యగా ఎస్ఎఫ్ఐ భావిస్తోందన్నారు.రాష్ట్రంలో 2025 పాలిసెట్ పరీక్ష 80,949 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే 28,996 మందికి ప్రభుత్వం సీట్లను అలాట్మెంట్ చేసిందనీ ప్రభుత్వం 1000 లోపు ర్యాంక్ వచ్చిన వారికి మాత్రమే పూర్తి రీయంబర్స్ మెంట్ చెల్లించి, మిగతా విద్యార్థులు 24,100 రూపాయలు వారే చెల్లించాలని నిర్ణయించడం పేద విద్యార్థులను వృత్తివిద్యకు దూరం చేయడమేన్నారు. పేదవిద్యార్థులు ట్రిపుల్ ఐటిలో సీట్లు రానివారు, త్వరగా స్థిరపడి కుటుంబానికి భరోసాగా ఉండాలని అనుకునే వారు ఈ కోర్సుల్లో చేరతారని ,పేదలపై ఒకేసారి ఇంత మొత్తంలో ఫీజులు పెంచిన ఏలా చదువులు కొనసాగిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం సుమారు 70 కోట్ల రూపాయల ప్రభుత్వం సంవత్సరానికి భరిస్తే విద్యార్థులు అంతా చదువుకునే అవకాశం ఉంది, కానీ ప్రభుత్వం విద్యార్థులే ప్రభుత్వం ఇచ్చే ఫీజుల కంటే ఎక్కువ చెల్లించాలని నిర్ణయిస్తే ఎలా చదువుతారని ఎస్ఎఫ్ఐ ప్రశ్నిస్తుందన్నారు.ప్రభుత్వం ఫీజులను పెంచాలని 2024 అక్టోబర్ 24న జీ.వో.నెం: 38 ఇచ్చిందని దానిని ఇప్పుడు అమలు చేయడం అనే దాని పేరుతో ప్రస్తుతం పాలిటెక్నిక్ 3వ సంవత్సరం చదువుతున్న వారిపై కూడా ఈభారం పడుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం అనే కాంగ్రెస్ ఫీజులను పెంచి, ఉన్న బకాయిలు విడుదల చేయకపోతే ఏలా ప్రజా ప్రభుత్వం అవంతుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో సాంకేతిక విద్యలో పేదలకు అందుబాటులో లేకుండా చేసే కుట్రలను తిప్పికొట్టాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థులకు పిలుపునిస్తుందన్నారు. తక్షణమే ఫీజులను తగ్గించాలని అందరి ఫీజును ప్రభుత్వం భరించాలని కోరారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం విస్తృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజు నగర నాయకులు త్రినాథ్, లోకేష్, మనోజ్, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలి

## - సి.పి.ఎం. పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం నియోజకవర్గంలో కేవలం నాలుగు వేల మందికి మాత్రమే రేషన్ కార్డులు అధికారులు ఫైనల్ చేశారని, వెంటనే సర్వే చేసి అర్హులైన వారికి వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని సి.పి.ఎం. పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ డిమాండ్ చేశారు. గురువారం వైరా రోడ్ ఖానాపురం హవేలీ మండల కార్యాలయంలో హవేలీ కమిటీ సమావేశం మండల కమిటీ సభ్యులు ఆనందరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇవ్వలేదు అని, ఆ ప్రభుత్వంపై విసిగి చెంది కాంగ్రెస్ కు ఓట్లు వేసి గెలిపించారని, ఈ ప్రభుత్వం అయినా ఇచ్చిన హామీ మేరకు వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో దాదాపు 40 వేల మంది నూతన రేషన్ కార్డులు కోసం మార్పులు, చేర్పులు కోసం దరఖాస్తులు చేసుకున్నారని గుర్తు చేశారు. అధికారులు దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఇంటికి వెళ్ళి సర్వే చేసి అర్హులైన వారిని ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. కానీ అధికారులు ఇప్పటికీ కేవలం నాలుగు వేలు రేషన్ కార్డులను మాత్రమే ఎంపిక చేశారని, మరి మిగతా వేల మంది దరఖాస్తుల పరిస్థితిపై కమిషనర్, మేయర్, తహశీల్దార్ ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలు కొత్త రేషన్ కార్డులు కోసం వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారని వెంటనే సర్వే నిర్వహించి అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు . ఈ సమావేశంలో ఖానాపూరం హవేలీ పార్టీ మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి. రమ్య తదితరులు పాల్గొన్నారు

# రేషన్ డీలర్ ఔదార్యం

**కల్లూరు జూలై17(సూర్య న్యూస్):**
కల్లూరు మున్సిపాలిటీ పరిధి కప్పల బంధం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ జిల్లెల్ల భాస్కర్ రెడ్డి గ్రామంలో ప్రధాన రహదారి లో గుంతలు ఏర్పడి, వర్షం వల్ల నీళ్ళు నిల్వ ఉండి రవాణాకు,వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉండటం గమనించి తనవంతుగా సుమారు 5వేలా రూపాయలతో 10 ట్రిప్పుల మొరంను తోలించి గుంతలు పూడ్చి గ్రామస్తులు చేత శభాష్ అనిపించుకున్నారు. నా ఇల్లు నా కుటుంబం అనుకునే ఈ రోజుల్లో కూడా తనకున్న దాంట్లో ఊరు కోసం ఖర్చు చేయడం అతని ఔదార్యానికి నిదర్శనం.గ్రామంలో ఉన్న గుంతలు సొంత డబ్బులతో మట్టి తోలించి పూడ్చిన భాస్కర్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

# అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

## - సంగేపు నరసింహారావు సంస్మరణ సభలో సిపిఐ నేతలు వెంకటేశ్వరరావు-ప్రకాష్ రావు



**మధిర సూర్య మేజర్ న్యూస్**
ప్రజాసేవకు అంకితమై వారి కష్టాలు ఇబ్బందులు తీర్చేటందుకు ప్రజల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొని సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి సీనియర్ కామ్రేడ్ అమరజీవి సంగేపు నరసింహారావు అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు,సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు అన్నారు.ఈనెల 5న సంగేపు నరసింహారావు మృతి చెందగా గురువారం మున్సిపాలిటీ పరిధి మడుపల్లిలో నరసింహారావు సంస్మరణ సభ జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఐ నేతలు తాటి వెంకటేశ్వరరావు, పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు ముందుగా నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ,మధిర ప్రాంతంలో సీపీఐ బలోపేతం కోసం ప్రజాప్రతినిధుల గెలుపు కోసం నిరంతరం నరసింహారావు కృషి చేశారన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అనేక ఉద్యమాల్లో నరసింహారావు ముందు వరుసలో ఉండేవారని ఆయన ఆశయ సాధన కోసం ఈ ప్రాంత కమ్యూనిస్టులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పంగా శేషగిరిరావు, తలారి రమేష్,శిలువేరు శ్రీనివాసరావు,నీరుకొండ మురళి, కొండూరి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి జూలై 17) మండలం మోటర్ సైకిల్ ను పెట్రోల్ ట్యాంకర్ ఢీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం కారేపల్లి మండలం కొమ్ముగూడెం స్టేజీ వద్ద చోటుచేసుకుంది. పోలీసుల కధనం ప్రకారం కామేపల్లి మండలం మద్దులపల్లికి చెందిన దుగ్గి సూర్యనారాయణ(52) ఇల్లందు నుండి మద్దులపల్లికి మోటర్ సైకిల్పై వెళ్తున్నాడు. ఖమ్మం నుండి ఇల్లందు వెళ్తున్న పెట్రోల్ ట్యాంకర్ ఎదురుగా ఢీకొనటంతో సూర్యనారాయణ అక్కడిక్కడే మృతి చెందాడు.దీనిపై కారేపల్లి ఎస్సై బి.గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పే బ్యాక్ సొసైటీ ఆధ్వర్యంలో టి ఎన్ జీ ఓస్ కేంద్ర కార్యదర్శిగా ఎన్నికైన జమ్మి జైపాల్‌కు ఘన సన్మానం

## –ఐ ఐ టి మద్రాస్ లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఆర్థిక చేయుతనందించిన పే బ్యాక్ సొసైటీ

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

జులై 17 ఖమ్మం నగరంలోని టి ఎన్ జీ ఓస్ ఫంక్షన్ హాల్ నందు టి ఎన్ జీ ఓస్ కేంద్రకమిటీ సభ్యులుగా ఎన్నికైన జమ్మి జైపాల్ లకు పే బ్యాక్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. అలాగే ఐ.ఐ.టి లో ర్యాంక్ సాధించిన లింగాల ఆదర్శ్,పెరుమాళ్లపల్లి సుమాంజలి విద్యార్థులను సత్కరించి నిరుపేద విద్యార్థిని సుమాంజలి కి 20,000/– , లింగాల ఆదర్శ్ కు 10,000/– మొత్తం 30,000 రూపాయల నగదును పే బ్యాక్ సొసైటీ ఆధ్వర్యంలో వారికి ఆర్థిక సహాయం చేయటం జరిగింది. ఈ సందర్భంగా పే బ్యాక్ సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణరావు, చిలకబత్తిని కనకయ్యలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.....మద్రాస్ ఐఐటి లో సీటు సంపాదించిన పెరుమాళ్ళ సుమాంజలి, లింగాల ఆదర్శ్ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండి తల్లి తండ్రులకు మరియు మనమొచ్చిన సమాజానికి తప్పకుండా సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దామళ్ళ సర్వయ్య ఎస్సి కార్పొరేషన్ మాజీ ఈ డి మాట్లాడుతూ...నేడు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో సంవత్సరాలుగా సొసైటీ చేస్తున్న




సేవలను గుర్తుంచుకొని తిరిగి మరల మీ భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ కి పోటీ చేస్తున్న అడ్వకేట్ మర్రి ప్రకాష్, రెంటాల ఆనంద్, అంబేద్కర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు లింగాల రవికుమార్, వరదా నర్సింహారావు, పెరుమాళ్ళ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు, దామల్ల సత్యం పప్పుల వేణుగోపాల్, బాబురావు, పాగ యోనా, సొసైటీ సభ్యులు మోహన్ రావు, సాయిబాబు, రాములు, విజయ్,గోవింద్, కృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై 17)మండలం సీతారాం పురం గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, కోటమైసమ్మ ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావులు ఇందరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వరమన్నారు. పదేండ్లు ఏండ్లుగా ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు ఇచ్చి వారి కలలు సాకారం చేసిందన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చరణ్, కాంగ్రెస్ నాయకులు గుండ్ల జగన్నాధం,అజ్మీర ఈర్య,సుడిగాలి ఉపేందర్,విష్ణు, సురేందర్‌రెడ్డి, చావా శ్రీనివాసరావు, ఉప్పునూరి పద్మ, పోట్లకాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బండారుశరాబందిరాజు "దశదిన" కార్యక్రమానికి హాజరైన:-పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**వైరా సూర్య మేజర్ న్యూస్:–**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వడ్డెర కమ్యూనిటీ లీడర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు శరా బంది రాజు గారు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని గురు వారం స్వగ్రామం నందు బండారు శరాబంది రాజుదశ దిన కార్య క్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకుతన ప్రగాఢ సానుభూతి తెలియ ,జేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వారితో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్త కళల మాజీ చైర్మన్ బండారు అంజనరాజు, జిల్లా ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, దాశరాజు కుటుంబరావు, మొహమ్మద్ అన్వర్, ఓర్సు శ్రీను, పూర్ణకంటి రామరావు, బండారు రామారావు తదితర గార్లు పాల్గొన్నారు.

# వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

## –కోటమైసమ్మ జాతర దుకాణాల వేలం పోటా పోటీ..

## –కోట మైసమ్మ తల్లి జాతర సందర్భంగా పెరిగిన వేలంపాట ఆదాయం..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై 17) సింగరేణి మండలంలోని త్వరలో రాబోవు దసరా పండుగ జాతర సందర్భంగా జరిగే ఉసిరికాయలపల్లి కోటమైసమ్మతల్లి జాతరలో దుకాణాల ఏర్పాటుకు దేవదాయశాఖ గురువారం వేలం పాటలు నిర్వహించింది. ఈ వేలం పాటలో పాటదారులు పోటికి వచ్చి వేలం పాటను పెంచేయటంతో అలయానికి వేలం ఆదాయం పెరిగింది. ఆలయం చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, దేవాదాయ పర్యవేక్షణ ఆధికారి ఈఎల్‌వీ వెంకట్రావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో పాటలను ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. కొబ్బరికాయల దుకాణం వేలం వాయిదా పడగా మిగతా 5 అంశాలకు సంబంధించి నిర్వహించిన వేలం గత ఏడాది కంటే .3లక్షలకు పైగా ఆదాయం లభించింది. దసరా సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో సెప్టెంబర్ 26 వ తేదీ నుంచి అక్టోబర్ 6వ వరకు 11రోజులు జరిగే జాతరలో మిఠాయిలు అమ్ముకునే లైసెన్స్ హక్కులు రూ.నన్నెబోయిన మల్లయ్య రూ.2.10 లక్షలకు దక్కించుకున్నారు. కొబ్బరి చిప్పలు ప్రోగు హక్కులను రూ.1.81 లక్షలకు కే.త్రిమూర్తులు, ఐస్ అమ్ముకొను లైసెన్స్ హక్కు రూ. 36,500 కు బి.



లక్ష్మీ దక్కించుకున్నారు. పుట్నాలు, పేలాలు అమ్ముకొనుటకు రూ. 72 వేలకు నాగరాజు కైవసం చేసుకున్నారు. లడ్డు పులిహోరలకు అమ్మకాలకు రూ.1.51 లక్షలకు రంజిత్‌లకు దక్కించుకున్నారు. కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, లడ్డు పులిహోర హక్కుల కోసం ఎవరు ముందుకు రాకపోవడంతో అధికారులు వాయిదా వేశారు.

వీటికి సంబంధించిన వేలాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి నిరంజన్, అలయ అధికారులు పగడాల మోహనకృష్ణ, పర్సా లలిత్ సాయికుమార్, ఆలయ ప్రధాన అర్చకులు కైలాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# యాసా కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 17 :**



పట్టణం లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మంత్రి పొంగులేటి ప్రధాన అనుచరులు యాసా శ్రీకాంత్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలోని ఆయిల్ ఫామ్ గెస్ట్ హౌస్ నందు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది ఈ సందర్భంలో తన అభిమానికి సహచర నాయకులు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి కేక్ కట్ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లం ఉపేందర్ గౌడ్, బొడ్డు తిరుపతిరావు గౌడ్, గుమ్మడిదల ప్రవీణ్, తమ్మిశెట్టి దుర్గారావు, మండలి సుబ్బారావు కంచపోగు ఉపేంద్ర, కిన్నెర నాగరాజు, ఇజ్జగాని సాయి, శీలం శ్రీరామ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## –జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు 'పైడిపల్లి'

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్ ):**



సంక్షేమ, అభివృద్ధి పథకాలు పేద ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని చిన్న బీరవల్లి గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులతో కలిసి భూమి పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతున్నామన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు గతం బాలరాజు, చంద్ర వెంకట్రావు, మర్సకట్ల సంజీవరావు, బూసి శివాజీ, బుద్ధ భూపాల్, గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం...



-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి....
-కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ దృఢ సంకల్పం...., -కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు...
-పాలేరు నియోజకవర్గంలోని 4585 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 62 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులు..
-పాలేరు నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పాల్గొన్న మంత్రి పొంగులేటి...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మహిళల ఆర్థిక సాధికారతే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, ఏ దిశగా దృఢ సంకల్పం తో ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి పాలేరు నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంతో తల్లికి కొడుకుకి ఉన్న అవినాభావ సంబంధం నాకు ఉందన్నారు. మీ దీవెనలతో 18 నెలల క్రితం ఇక్కడి నుంచి కనివిని ఎరుగని మెజారిటీ తో నన్ను గెలిపించారన్నారు. రావణాసుర పరిపాలన వద్దు అని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కి అధికారం కట్టబెట్టారన్నారు. ఏదోడికి భరోసా ఇవ్వడంలో ఆనాటి ప్రభుత్వం విఫలమైందని, కానీ పేదవాడి పక్షపాతిగా ఈ 18 నెలల నుంచి ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అన్నారు. పేదవాడి పక్షపాతిగా ఎలా నడుచుకుంటున్నమో చెప్పడానికే రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఆనాటి ప్రభుత్వం బెల్ట్ షాపులు పెట్టి ప్రోత్సహిస్తే, మీరు ఎంచుకున్న ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులను ఇచ్చిందని మంత్రి అన్నారు. రెండు రోజుల క్రితమే రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తుంగతుర్తిలో ప్రారంభించుకున్నామన్నారు. 5 లక్షల 65 వేల కొత్త రేషన్ కార్డులను ఈ ప్రభుత్వం ఇస్తుందని, 16 లక్షల మంది పేర్లు రేషన్ కార్డుల్లో చేర్పులు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆనాటి ప్రభుత్వం పదేళ్ళలో 90 వేల ఇండ్లు మంజూరు చేసి, 60 వేల ఇండ్లు మాత్రమే పూర్తి చేసిందని, మిగతా 30 వేలు మొండి గోడలతో అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. అంటే సగటున గడిచిన పదేళ్లలో ఆనాటి ప్రభుత్వం హయంలో ఏడాదికి కేవలం 6 వేల ఇళ్లు మాత్రమే పేదలకు ఇచ్చారన్నారు. ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వంలో మొదటి విడతలోనే ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా రాబోవు మూడు విడతల్లోనూ అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, ఎవరూ కూడా ఇల్లు రాలేదని ఆభద్రతకు లోను కావొద్దన్నారు. పాలేరు నా ఇల్లు ప్రతీ ఒకరికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని మంత్రి అన్నారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా పేదవాడు ఐతే చాలు ఇందిరమ్మ ఇళ్లు, సంక్షేమ పథకాలను అందించే బాధ్యత తనదని తెలిపారు. గత ప్రభుత్వం రైతుని రాజు చేస్తామని చెప్పి పదేళ్లలో కేవలం రూ.17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 10 నెలల్లోనే 20 వేల కోట్లకు పైగా రైతు రుణమాఫీ చేసి చూపిందన్నారు. రైతు భరోసా ను ఎకరాకు 10 వేల నుండి 12 వేలకు పెంచి, 9 రోజుల్లోనే 9 వేల కోట్లను రైతు ఖాతాల్లో జమ చేసిందన్నారు. సన్నాలకు మద్దతు ధర తోపాటు, 500 రూపాయల బోనస్ ఇచ్చి రైతును రాజు చేసింది. నిరుద్యోగ యువతకు అన్న మాట ప్రకారం 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. రాబోయే కొద్ది కాలంలోనే మరిన్ని ఉద్యోగాలు ఇస్తామని, కేవలం రెండేళ్ల లోనే లక్ష ఉద్యోగాలు ఇస్తామని, ఇలా దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం, చివరికి కేంద్ర ప్రభుత్వం కూడా ఇవ్వలేదని మంత్రి తెలిపారు. హాస్టల్ లలో మెస్ ఛార్జీలు 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచి, పిల్లలకు మంచి ఆహారం అందిస్తున్నామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే వంట గ్యాస్ సిలండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు మన ప్రభుత్వం పెంచిందన్నారు. కోటిమంది మహిళల ను కోటీశ్వరులను చేయడమే మన ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ధాన్యం కొనుగోలు, ఆర్టీసీ అద్దె బస్సుల బాధ్యత నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇవ్వాలన్నదే మన ప్రభుత్వం ధ్యేయమని తెలిపారు. మహిళా సంఘాల నుంచే ఆడబిడ్డలు ఇందిరమ్మ ఇళ్లు కట్టు కోవడానికి రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, పాలేరు నియోజకవర్గంలోని 4585 మహిళా సంఘాలకు 5 కోట్ల 62 లక్షల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. గత సంవత్సరం మొదలైన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అంచెలంచెలుగా ఎదిగి, ఎన్నో విజయాలు సాధించిందన్నారు. అద్దె ఆర్టీసీ బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, స్త్రీ టీ, షీ రాక్స్ కేంద్రాలు ఎన్నో ఏర్పాటయి, మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి, ఆర్థిక సాధికారత దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. రుణాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ 14 జూలై న సీఎం తుంగతుర్తి లో ప్రారంభించారన్నారు. జిల్లాలో 19 వేల 400 పై చిలుకు కొత్త కార్డులు ఇస్తున్నామన్నారు. కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ప్రతి నెల అందిస్తున్నామన్నారు. అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, సంక్షేమ గురుకులాల్లోనూ పిల్లలకు సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గంలోని 4585 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 62 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను, లోన్ భీమా క్రింద 56 మంది సభ్యులకు గాను రూ. 44.90 లక్షల చెక్కును సభ్యుల సంఘాలకు, ప్రమాద భీమా క్రింద 5 గురు సభ్యుల నామినీ ఖాతాల్లో 10 లక్షల చొప్పున 50 లక్షలు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, డిఎం సివిల్ సప్లయీస్ శ్రీలత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపిడివో లు, , మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.
















# త్రివేణీలో బాల బాలికలకు సురక్షితమైన వ్యవస్థల మీద అవగాహన సదస్సు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

బాల బాలికలకు అన్ని రంగాలలో సురక్షితమైన వ్యవస్థలను ఏర్పాటు చేసి అందించాలని బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారతరాణి పిలుపునిచ్చారు. స్కోప్ ఆర్డి చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక వైరా రోడ్ నందు గల త్రివేణి స్కూల్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పిల్లలు అంతర్జాలని వినియోగించడం తప్పనిసరి అయిందని అన్నారు కానీ వాటిని పిల్లలు సరైన రీతిలో వినియోగించి చదువుకు భవిష్యత్తుకు తోడ్పడేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉపాధ్యాయులపై ఉందన్నారు సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేయడం ద్వారా బాలలు నిరంతరం అంతర్జాలంలో వేధింపులకు గురై మానసిక శోభ అనుభవిస్తున్నారని అలాంటి వారందరికీ మనము తోడ్పాటునందించాలని కోరారు. ఇన్స్టాగ్రామ్ లో పరిచయమైన ఒక వ్యక్తి కోసం రాజస్థాన్ నుంచి ఖమ్మం వచ్చిన బాలిక కేసును సోదాహరణంగా వివరించి ఇలాంటివి జరగకుండా మన జిల్లాలో బాలలందరినీ సురక్షితంగా ఉంచడానికి ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా ఉండాలన్నారు సైబర్ సెల్ ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆన్లైన్ నేరాలు రోజు రోజుకి రెట్టింపు సంఖ్యలో నమోదు అవుతున్నాయని మన ఫోన్ లకు



వచ్చే అనవసరమైన మెసేజ్లను లింకులను తెరవద్దని పొరపాటున తెరిస్తే మన వ్యక్తిగత వివరాలతో పాటు అకౌంట్లో డబ్బు కూడా మాయమవుతుందని సైబర్ నేరగాళ్లు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఈమెయిల్స్ ద్వారా సామాజిక మాధ్యమాల ద్వారా మెసేజ్ ల ద్వారా రకరకాల లింకులను పంపుతూ అమాయకులను ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు ఒకవేళ సైబర్ నేరం జరిగినట్టు గుర్తిస్తే గంటలోపు 1930 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు గోల్డెన్ అవర్ లో ఫిర్యాదు చేయడం ద్వారా సాధ్యమైనంత త్వరగా డబ్బును తిరిగి పొందవచ్చు అన్నారు. స్కోప్ ఆర్డి డైరెక్టర్ ఎంఎల్ ప్రసాద్




మాట్లాడుతూ చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో అంతర్జాలంలో బాలలు సురక్షితంగా ఏ విధంగా ఉండాలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు జిల్లాలోని బాలలు ఎటువంటి వేధింపులకు గురికాకుండా అవగాహన కల్పిస్తూ సంబంధిత శాఖల ద్వారా సహాయాన్ని పొందేలా చూస్తున్నామని తెలిపారు బాలల సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఫోన్ చేసి తెలిపి సహాయం పొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి డైరెక్టర్ ఎంఎల్ ప్రసాద్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రమీల కోఆర్డినేటర్ లక్ష్మి సుజాత, మరియు త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు గారు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 18, జూలై, 2025

# జిల్లా కాంగ్రెస్ నేత పెండెకట్ల యాకయ్య ఇంటికి విచ్చేసిన మంత్రి సీతక్క





**ఘనస్వాగతం పలికిన యాకయ్య అనుచరులు**

**రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని యాకయ్యను ఆశీర్వదించిన సీతక్క**

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) :** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరా మహిళాశక్తి పథకం సంబరాల్లో భాగంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమాభివృద్ధి శాఖామంత్రి సీతక్క గురువారం ఇల్లందు పట్టణానికి రావడం జరిగింది. పట్టణంలోని జేకే మైదానంలో ఏర్పాటు చేసిన సభలో జిల్లా మంత్రి పొంగులేటితో కలిసి రూ. 28.75కోట్ల వడ్డీలేని రుణాలను పంపిణీ చేశారు. అనంతరం సీతక్క అనుచరుడు, ఆదివాసీ జిల్లా కాంగ్రెస్ నేత అయిన పెండెకట్ల యాకయ్య దొర స్వగృహానికి మంత్రి సీతక్క వెళ్లగా యాకయ్య దొర అనుచరులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా యాకయ్య యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా చేస్తూ ఇల్లందు నియోజకవర్గప్రజల్లో చక్కని గుర్తింపు సొంతం చేసుకోవడం సంతోషకరమని అభినందించారు. రానున్నకాలంలో రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదిగి ప్రజాసేవ చేయాలని యాకయ్యకు మంత్రి సీతక్క సూచించారు. ఈ కార్యక్రమంలో యాకయ్య కుటుంబసభ్యులు, అనుచరులు, కాంగ్రెస్ మాజీ టౌన్ ప్రెసిడెంట్ జానీ, ప్రముఖ వ్యాపారి గౌస్, వెంకట్, నాయకులు గోచికొండ సత్యనారాయణ, గోచికొండ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# అడవి ప్రాంతంలో విత్తనాలు చల్లిన ఎన్ సిసి విద్యార్థులు





**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** మణ్డలపరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనందఖని పాత కొత్తగూడెంలోని ఎన్సిసి విద్యార్థులచే జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి పర్యవేక్షణలో పాఠశాల విద్యార్థులచే సేకరించబడిన విత్తనాలను తిరిగి అడివిలో చల్లే కార్యక్రమాన్ని విజయవంతంగా ఎన్సిసి విద్యార్థులు నిర్వహించారు.అలాగే తెలంగాణ ఎన్సిసి డైరెక్టర్ ఆదేశానుసారం "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించే మహత్తర కార్యక్రమాన్ని కల్పించినందుకు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక కృతజ్ఞత తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఆఫీసర్ బి వీరు నాయక్ అలాగే పాఠశాల ఉపాధ్యాయ బృందం బి రమేష్, యన్ రమేష్, పుల్లారావు, పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు క్రీడల్లో నైపుణ్య శిక్షణ





**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్**

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు చదువుతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించి, వివిధ క్రీడలలో కూడా ప్రత్యేక తర్ఫీదు ఇచ్చి వారిని అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.గురువారం పాల్వంచలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో కొత్తగా ఏర్పాటు చేసిన టేబుల్ టెన్నిస్ ను క్రీడలను శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న ప్రతిభా నైపుణ్యాలను వెలికితీయడానికి అన్ని ఆశ్రమ పాఠశాలల్లో కొత్తగా వ్యాసరచన, ఉపన్యాసం పోటీలతోపాటు కుట్లు ,అల్లికలు, కరాటే తదితర అంశాలలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారిలో నైపుణ్యాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గతంలో విద్యార్థులు మంచి మార్కులు సాధించడమే కష్టంగా ఉండేదని ప్రస్తుతం విద్యతో పాటు శారీరకంగా, మానసికంగా, దృఢత్వంతో పాటు నైపుణ్యాన్ని పెంపొందించేందుకు గాను ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు ఆశ్రమ పాఠశాలలో హాకీ, హ్యాండ్ బాల్, బాల్ బ్యాట్మెంటన్ , రెజ్లింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఏడాది ఐదు ఆశ్రమ పాఠశాలలో టేబుల్ టెన్నిస్ కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని అనుకున్నది లక్ష్యం సాధించేవరకు శ్రమించాలని అన్నారు. పాఠశాల ఆవరణలో చెత్తాచెదారం లేకుండా ఎప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అలాగే వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించి తాజా కూర గాయలతో విద్యార్థులకు సమయానుకూలంగా భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ టి డి ఓ చంద్రమోహన్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటనారాయణ, హెచ్ఎం భద్రం, వార్డెన్ పవన్, టిడిఐ గోపాల్ రావు, పిఈటి ,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కత్తితో దాడి చేసిన వ్యక్తులు అరెస్టు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల7వ తేది రాత్రి టేకులపల్లి లోని డాల్ఫిన్ బేకరీ సమీపంలో కత్తితో వ్యక్తిపై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్.ఐ.ఎ. రాజేందర్ తెలిపారు. టేకులపల్లి ఎస్.ఐ.ఎ. రాజేందర్ కథనం ప్రకారము గురువారము టేకులపల్లి లోని కేసీఆర్ కాలనీకి చెందిన గూగులోత్ రవి పై కత్తి తో దాడి చేసిన, మూడ్ తండా కి చెందిన గుగులోత్ వినోద్, వినోద్ కి సహకరించిన వాంకుడోత్ ప్రవీణ్ కుమార్ లను ఉదయం గుగులోత్ వినోద్ ఇంటి వద్ద పట్టుకొని, అరెస్ట్ చేసి వారిద్దరిని రిమాండ్ నిమిత్తం ఇల్లందు కోర్టు కి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలి

**విద్యార్థులకు బ్యాగ్స్,పుస్తకాలు,ఆట వస్తువులు పంపిణీ**

**ఆధార్ స్వచ్ఛంద సంస్థ అభినందనీయం**

**కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు**



**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు ఉజ్వల భవిష్యత్తు అందించాలని కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు అన్నారు.గురువారం 'ఆధార్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తోలెం రమేష్ ఆధ్వర్యంలో కరకగూడెం మండలంలోని గొల్లగూడెం,కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బ్యాగ్స్,నోటు పుస్తకాలు,ఆట వస్తువులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై పివిఎన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవిజ్ఞాన ఉపాధ్యాయులు అభ్యసించడం వలన విద్యార్థులు ప్రతి రంగంలో ముందుంటున్నారు. విద్యార్థులు మంచి మార్గంలో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.సమాజ సేవలో ఎనలేని సంతృప్తి దాగివుంటుందని ప్రతీ ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం ఆధార్ స్వచ్ఛంద సంస్థ చేసిన సేవ అభినందనీయమని ప్రసంసించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు ఎస్సై సంస్థ నిర్వహకులు రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటర్లు విజయ్, సురేష్, ప్రధాన ఉపాధ్యాయులు నాగేశ్వరావు, రాధ, శ్రీను, సంస్థ సభ్యులు బట్ట బిక్షపతి, గుడ్ల రంజిత్, ఇర్ప కుశేలుడు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు





**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలోని జెవిఆర్ ఓ.సి, జెవిఆర్ సి.హెచ్.పి ని డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు గురువారం సందర్శించారు. జనరల్ మేనేజర్ క్యాంప్ కార్యాలయంలో జేవిఆర్ఓసి అలాగే కిష్టారం ఓసీ ఉపరితల గనుల మ్యాపుల ద్వారా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఉపరితల గనుల వివరాలను వివరించారు. నూతనంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టు వికే ఓ.సి ఉపరితల మైన్ వివరాలను, వాటి రికార్డులను వివరించారు. అనంతరం జెవిఆర్ ఓ.సి, సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించి అక్కడ జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.ఎం ఎం.షాలేం రాజుని అడిగి తెలుసుకున్నారు. బొగ్గు నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలతో బొగ్గు నాణ్యత సామర్థ్యం ఉత్పత్తి ఐయే లాగా చూడాలని అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలతో బొగ్గు ఉత్పత్తి తీయాలని సూచించారు. అనంతరం జేవిఆర్ ఓసి వ్యూ పాయింట్ వద్ద ప్లాంటేషన్ చేశారు. అనంతరం జెవిఆర్ సి.హెచ్.పి లోడింగ్ పాయింట్ ను సందర్శించి సి.హెచ్. పి నందు రైలు మార్గం ద్వారా జరుగుతున్న బొగ్గు రవాణా గురించి, సైలో బంకర్ నుండి దుమ్ము ధూళి వెలువడకుండా తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించారు బొగ్గు రవాణాను చేయాలని, బొగ్గు గ్రేడ్ లను పరిశీలించి నాణ్యమైన బొగ్గును సరఫరాచేయాలనీ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జేవిఆర్ ఓసి ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ఎంవి. నరసింహారావు, జేవిఆర్ సి.హెచ్.పి డీజీఎం (ఈ,ఎం) కె. సోమశేఖర్, డీజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డీజీఎం (ఐఈడి) ఎన్. యోహాన్ మరియు కొత్తగూడెం ఏరియా ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## క్రీడా మైదానం కోసం ఫారెస్ట్ గ్రౌండ్‌ను ఇవ్వండి

### మంత్రి సీతక్కకు విన్నవించిన మడత వెంకట్ గౌడ్



**ఇల్లందు,సూర్య (మేజర్‌న్యూస్)-** ప్రస్తుతం జ్యూడిషియల్ శాఖ వారి ఆధీనంలో ఉన్న ఫారెస్ట్ గ్రౌండ్‌ను మున్సిపాలిటీకి అప్పగించాలని, అదేవిధంగా మూసివేసిన ఓసి స్థలాన్ని ఇల్లు లేని పేదలకు పంచాలని విజ్ఞప్తి చేస్తూ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ మంత్రి దనసరి శీతక్కకు విన్నవించారు.అనాధికాలంగా క్రీడాకారులు వినియోగించుకుంటున్న ఫారెస్ట్ గ్రౌండ్ ను జ్యూడీషియల్ శాఖ వారు స్వాధీనం చేసుకున్నారని, అయితే ఇల్లందుకు మంజూరైన కోర్టు ఇతర ప్రాంతాలకు తరలించడంతో గ్రౌండ్ నిరుపయోగంగా ఉందని, కాబట్టి గతంలో మాదిరిగానే ఆ గ్రౌండ్లను క్రీడాకారులు వినియోగించుకోవడానికి సహకరించాలని గౌడ్ సీతక్కని కోరారు. ఈ గ్రౌండ్ ఒక్క క్రీడాకారులకే కాకుండా దసరా ఉత్సవాల్లో పట్టణ ప్రజల కు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా జెకె పై ఓసిలో బొగ్గు తీయడం పూర్తయిన సందర్భంగా ఆ స్థలాన్ని ఇల్లు లేని పేద ప్రజలకు ఇవ్వడానికి అనుమతిని ఇప్పించాల్సిందిగా ఆయన కోరారు. అదేవిధంగా 76 జీవో కింద ఇల్లందు పట్టణంలోని గృహ సముదాయాలను క్రమబద్ధీకరించాలని మంత్రిని వెంకట గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ గౌడ్ వెంట ఏక్తా హౌస్ సభ్యులు కోటగిరి రాజు, మునాఫ్, కర్లపాటి కిరణ్, అరుణ్ కుమార్, జానీ ,సదానందం, గోపి తదితరులు పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపదికన పార్టీ పదవుల్లో స్థానం కల్పించండి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** జనాభా ప్రాతిపదికన పార్టీ పదవులు స్థానం కల్పించాలని బిజెపి మాజీ మంత్రివర్యులు అమర్ సింగ్ తిలావత్, ఇల్లెందు నియోజకవర్గ బిజెపి నాయకులు బోడ పుణ్య నాయక్ లు కోరారు. బుధవారం నూతనంగా ఎన్నుకోబడ్డ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రరావు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి సమస్యలను విన్నవించారు. రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్రరావు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్రంలో విజయకేతనం వేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిక్కా వెంకటేశ్వర్లు, నెల్లూరు సత్యం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ నాగేందర్, బానోత్ పంతులు, బోడ సురేష్ లు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని రాజాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో గురువారం అంబేద్కర్ యూత్ సమక్షంలో మాదిగల రిజర్వేషన్ పోరాట సమితి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ చాపలమడుగు వెంకటేశ్వర్లు పాల్గొని జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ కోసం మాదిగల జాతిపిత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ అభ్యుదయానికి చేసిన పోరాటం అపూర్వమని, ఏబిసిడి వర్గీకరణ కోసం ఆయన జరిపిన ఉద్యమమే నేడు రాజకీయ ఉద్యోగాల్లో విద్యలో మాదిగల మందకృష్ణ మాదిగ కు రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు వేముల వెంకటేశ్వర్లు, సిరికొండ రవిచంద్ర, నారా పోగు ప్రశాంత్ బాబు, చర్ల రమేష్ బాబు, బొల్లిపోగు పెద్ద రాములు, బొల్లిపోగు చిన్న రాములు, గొల్లపల్లి మల్లేష్, శ్రీనాథ్, జ్ఞానరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి





### సమస్యల సాధనకై హెచ్ఎంఎస్ పోరాటం

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి జేవిఆర్ఓసిలో హెచ్ ఎం ఎస్ ఆధ్వర్యంలో గురువారం గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ గెట్ మీటింగ్‌కి హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు జేబీసీసీ మెంబర్ రియాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఎన్నికల సమయంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు దాదాపు 50 రకాల వాగ్దానాలు చేశారన్నారు. కానీ నేటి వరకు కూడా ఏ ఒక్క వాగ్దానాన్ని స్పష్టమైన పరిష్కారం చేయలేకపోయారని, కార్మికులను మోసం చేసి మాయ మాటలతో ఓట్లు దండుకున్నసంఘాలు కార్మికులకు లాబాదాయకమైన ఎటువంటి కార్యక్రమాలు చేయలేకపోయారని విమర్శించారు. అదే విధంగా స్టాండర్డ్ మీటింగ్లో జరిగిన చర్చల గురించి వేజ్ బోర్డులో జరిగిన చర్చల గురించి హెచ్ఎంఎస్ యూనియన్ చేపట్టే కార్యక్రమాల గురించి వివరించారు. ఏరియాలో నెలకొన్న సమస్యలను పరిష్కార మార్గాలు వాటి సాధన కార్యక్రమాలు హెచ్ఎంఎస్ ఎల్లవేళల చేపడుతుందని హెచ్ఎంఎస్ కార్మిక పక్షాన పోరాటం చేస్తుందని తెలిపారు.కొత్త ఉద్యోగాలు, కొత్త బావులు సింగరేణి మునగడ కోసం ప్రైవేటైజేషన్ కాకుండా కార్మిక శక్తిని కాపాడ్డానికి హెచ్ ఎంఎస్ ముందుండి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.సత్తుపల్లి డిస్పెన్సరీ లో సమస్యలను తెలుసుకొని సీఎంఓ ని కలిసి మెమోరండం అందజేసారు. కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ని కలిసి అక్కడ సమస్యలు వివరించి వాటిని పరిష్కరించాలని కోరారు. జీకే ఓసిలో హెడ్ ఓవర్ మెన్ గా పనిచేసే శ్రీనివాసును ఇకనుంచి హెచ్ఎంఎస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కార్మిక సంక్షేమం విషయంలో రాజీ లేకుండా పోరాటం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్ అహ్మద్ తో పాటు ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, బ్రాంచ్ సెక్రెటరీ ఆసిఫ్, సత్తుపల్లి ఏరియా ఇన్చార్జ్ అజ్గర్ ఖాన్, కొత్తగూడెం ఏరియా మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ సాంబశివరావు, సెంట్రల్ కమిటీ మెంబర్ నసీం ఖాన్, జేవిఆర్ఓసి ఫిట్ సెక్రెటరీ శ్రీనివాస్, సమంత, సెక్రెటరీ నరసింహారావు, మహేష్, కిష్టారం ఓసి సెక్రెటరీ మొగిలి, కొత్తగూడెం ఆర్ సి ఎస్ పి సెక్రెటరీ పూర్ణచందర్, వీకే వర్క్ షాప్ సెక్రటరీ కరీం పివికే సెక్రెటరీ చిట్టిబాబు ఏరియా బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వరానంద్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాలచందర్ రెడ్డి, ఓల్డ్ సిఎస్ పి సెక్రెటరీ షకీల్ ,ప్రవీణ్ ,కనకారావు ,మహేష్ పవన్ రమేష్,అలీమ్, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు







### డిఎస్పి అబ్దుల్ రహమాన్

### డీఎస్పీ పర్యవేక్షణలో మాచిన పేట గ్రామంలో కార్టన్ సర్చ్

### ప్రభుత్వ నిషేధిత గుడుంబా,గుట్కా,మద్యం స్వాధీనం

### సరైన పత్రాలు లేని 65 వాహనాలను గుర్తించి జరిమానా విధింపు

### అసాంఘిక కార్యకలాపాల సమాచారం ఇవ్వాలని సూచన

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలోని మాచినపేట గ్రామంలో గురువారం ఉదయం కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో కార్టన్ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పర్యవేక్షణలో కార్టన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ఇండ్లలో సోదాలు చేపట్టారు. అనంతరం డిఎస్పి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. పోలీసులు నిర్వహించిన సోదాల్లో ప్రభుత్వ నిషేధిత నాటుసారాను స్వాధీనం చేసుకున్నామని, నాటుసారా విలువ సుమారు రూ 4వేలు విలువ ఉంటుందన్నారు.బెల్ట్ షాపుల్లో ఎక్కువ మొత్తంలో నిలువఉంచిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని, మద్యం విలువ సుమారు రూ 15వేలు విలువ ఉంటుందని, అక్రమంగా నిలువఉంచిన ప్రభుత్వ నిషేధిత గుట్కా పాకెట్లను స్వాధీనం పరచుకున్నామని, గుట్కా పాకెట్ల విలువ సుమారు రూ 3 వేలు ఉంటుందని వెల్లడించారు.గ్రామంలో నిర్వహించిన కార్టన్ సర్చ్ లొ సరైన పత్రాలు లేని 65 వాహనాలను గుర్తించామని,పత్రాలు లేని వాహన యజమానులకు రూ 8వేల 900ల జరిమానా ను విధించడం జరిగిందన్నారు.గంజాయి వంటి ప్రభుత్వం నిషేధిత పదార్థాలను గుర్తించడానికి నార్కోటిక్ డాగ్స్ ద్వారా సోదాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం గ్రామస్తులతో ప్రభుత్వ నిషేధిత వస్తువులను ఉపయోగించకుండాలని అవగాహనా కల్పించారు. డిఎస్పి రెహమాన్ మాట్లాడుతూ ప్రజలు చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,పాల్పడే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందివ్వాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని డిఎస్పి పేర్కొన్నారు.మట్కా,జూదం,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసామని,చట్ట వ్యతిరేక కార్యక్రమాలను ప్రోత్సహించే వారిని,పాల్పడే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇనిస్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి,జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి సీఎండీని కలిసిన హాతీరాం నాయక్



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి సంస్థ సీఎండి బలరాం నాయక్ ను గిరిజన ఉద్యోగుల సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు వాంకుడోత్ హతీరాం నాయక్ గురువారం హైదరాబాదులోని వారి కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణిలో గిరిజన ఉద్యోగుల సమస్యలను సీఎండీకి తెలియజేసి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు హతీరాం నాయక్ తెలిపారు.అనంతరం బీజేపీ రాష్ట్ర ఇంచార్జి చంద్రశేఖర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, ప్రేమేందర్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి ఇల్లందు నియోజకవర్గ పార్టీ పరిస్థితులపై చర్చించినట్లు హతీరాం నాయక్ పేర్కొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి







## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్ట్ కార్డు ద్వారా అర్జీ

### పిడిఎస్‌యు ప్రధాన కార్యదర్శి జె.గణేష్

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** పిడిఎస్‌యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని జూనియర్ డిగ్రీ కాలేజీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని విద్యార్థులతో కలిసి ఉత్తరాలు వ్రాయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జె.గణేష్ మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధి ప్రధాన ఎజెండాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఇచ్చిన హామీలను మర్చిపోయిందన్నారు. దాదాపు రాష్ట్రంలో రూ 8,000 కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్లు పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. స్కాలర్షిప్ రియంబర్స్మెంట్లు విడుదల చేయని కారణంగా డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించడానికి డబ్బులు ఉన్నాయి కానీ విద్యార్థులకు రియంబర్స్మెంట్ ఇవ్వడానికి డబ్బులు లేవని విమర్శించారు. విద్యారంగం నిర్లక్ష్యం చేస్తే కెసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా పడుతుందన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫ్రీయంబర్స్మెంట్లను విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు వి.భార్గవ్.వి. సరిత.బి వరుణ్ బి అరుణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సు ఓనర్స్ మెంబర్ షిప్ కార్యక్రమం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం, పాల్వంచ, భద్రాచలం సాయి రాజ్ ట్రావెల్స్ రాజు ఆధ్వర్యంలో మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు సమస్యల పైన రాష్ట్ర కమిటీ సభ్యులకు వారు వివరించారు. వారికున్న సమస్యల మీద తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ సాయి రాజ్ ట్రావెల్స్ రాజు, రాష్ట్ర అధ్యక్షులు కే గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇల్లితం నరసింహారెడ్డి, సోమయ్య, వెంకటేష్, బాల్ రెడ్డి, ప్రభాకర్, శ్యామ్, ఖాదర్ బాబా, సురేష్,తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పర్యటనలు కొనసాగుతున్నాయని ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్న కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# సింగరేణి పీఆర్ఓకు జర్నలిజంలో డాక్టరేట్ ప్రదానం



## రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా స్వీకరణ

## అభినందనలు తెలిపిన సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** సింగరేణి హైదరాబాద్ కార్యాలయంలో ప్రజా సంబంధాల అధికారి(పీఆర్ఓ)గా పనిచేస్తున్న శ్రీరాముల శ్రీకాంత్ తాను సమర్పించిన పరిశోధన అధ్యయనానికి తెలంగాణ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారు. బుధవారం నిజామాబాద్ లోని తెలంగాణ యూనివర్సిటీలో జరిగిన రెండో స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ నుండి డాక్టరేట్ సర్టిఫికెట్ ను శ్రీరాముల శ్రీకాంత్ స్వీకరించారు.'సాంఘిక, రాజకీయ ఉద్యమాల్లో సామాజిక మాధ్యమాల పాత్ర, తెలంగాణ ఉద్యమంపై కేసు స్టడీ' అనే అంశంపై తాను సమర్పించిన పరిశోధనాత్మక అధ్యయనానికి ఆయనకు ఈ డాక్టరేట్ ను బహూకరించారు. ఉవ్వెత్తున సాగిన తెలంగాణ ఉద్యమంలో యువత అగ్రభాగంలో నిలిచారు.దీనికి ఉద్యమ ఆకాంక్షను విస్తృతంగా జనబాహుళ్యంలోకి తీసుకెళ్లడంలో, సామాన్యుల భావ వ్యక్తీకరణకు సోషల్ మీడియా దోహదపడింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ విధంగా సోషల్ మీడియా కీలక భూమిక పోషించింది అని వివరిస్తూ శ్రీకాంత్ తన పరిశోధన పత్రాన్ని సమర్పించారు.ఇప్పటి వరకు సింగరేణి ఉద్యోగుల్లో పీ హెచ్ డీ సాధించిన వారు అతి కొద్ది మంది మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత చదువుల పట్ల జిజ్ఞాసతో శ్రీకాంత్ పీ హెచ్ డీ సాధించటంపై ఛైర్మన్, ఎండీ ఎన్. బలరామ్ తన అభినందనలు తెలిపారు. వృత్తి బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత విద్యార్హతలు సాధించాలనుకునే వారికి ప్రేరణను ఇస్తుందన్నారు. తన పరిశోధన అనుభవంతో సింగరేణి ప్రజా సంబంధాల విభాగానికి కూడా మంచి పేరు తీసుకువస్తారని ఆకాంక్షించారు.అలాగే ఈడీ(కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని, జీఎం(మార్కెటింగ్) టి.శ్రీనివాస్, సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు తమ అభినందనలు తెలిపారు.



# స్పోర్ట్స్ మేన్స్ కు ఆట వస్తువులు, దుస్తులు అందజేయాలి

### ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియా లో 2023- 24, మరియు 2024- 25, రెండు సంవత్సరాల నుండి స్పోర్ట్స్ కు సంబంధించిన వాలీబాల్, హాకీ, ఫుట్బాల్, తదితర అట వస్తువులు, స్పోర్ట్స్ మెన్స్ ధరించే దుస్తులు ఇవ్వకపోవడంతో స్పోర్ట్స్ మెన్స్ చాలా ఇబ్బందులు పడుతున్నారని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ పేర్కొన్నారు. ఈమేరకు గురువారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎంహోశాలెం రాజు కు మెమోరాండం అందజేశారు. అనంతరం రజాక్ మాట్లాడూతూ గతంలో కూడా ఐఎన్టీయూసీ యూనియన్ ద్వారా రిప్రజెంటేషన్ చేయడం జరిగిందన్నారు. స్పోర్ట్స్ మెన్లకి సరైన టైంలో ఆట వస్తువులు దుస్తులు ఇస్తే వారు మరింత నైపుణ్యతను కనబరిచి సింగరేణి సంస్థకు మంచి పేరు తేవడంలో ముందుంటారని తెలియజేశారు. సమస్య పై జిఎం సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మగుడిలో గురువారంను పురస్కరించుకొని అమ్మ వారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందుల భాగంగా అమ్మ వారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర పూజలు అర్చకులచే నిర్వంచారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణ అధికారి రజనికుమారి, పాలక మండలి ఛైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చెవుగాని పాపారావు, పెండ్లి రామిరెడ్డి, భూక్యా గిరిప్రసాద్ సిబ్బంది భర్తులు పాల్గొన్నారు.

### ఈ నెల 20 న శాఖాంబరి అలంకరణలో పెద్దమ్మతల్లి

ఈ నెల 20 వ తేదీ పెద్దమ్మతల్లీ అమ్మవారు శాంఖాంబరి అలంకరణ భక్తులకు దర్శనము ఇస్తారు.కావున భక్తులు అధిక సంఖ్య అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వికరించి అమ్మవారికృపకు పాత్రులు కాగలరని దేవస్థాన కార్యనిర్వహణఅధికారి కోరారు.

# పెండింగ్ కేసుల పరిష్కారం కోసం 90 రోజుల పాటు మధ్యవర్తిత్వం డ్రైవ్

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించడానికి జులై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు 90 రోజులపాటు మధ్యవర్తిత్వం డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ , కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశం కోసం మీడియేషన్ అనే పేరుతో ఈ డ్రైవ్ ను నల్సా, న్యూఢిల్లీ, సుప్రీం కోర్టు మీడియేషన్ అండ్ కన్సిలేషన్ ప్రాజెక్టు కమిటీ సంయుక్తంగ నిర్వహిస్తుందని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులకు డబ్బు, సమయం, సత్వర న్యాయ పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ఈ మధ్యవర్తిత్వంలో వివాహ బంధానికి సంబంధించిన వివాదాలు, ప్రమాద క్లైమ్ లు, గృహహింస కేసులు, చెక్ బౌన్స్ కేసులు, సివిల్, క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, రుణ రికవరీ కేసులు మొదలైన కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.